


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 3 జనవరి 2026 15 పేజీలు






# ఇక పురపాలక పోరు..

# పార్టీలకు అగ్నిపరీక్ష


సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు పురపాలక ఎన్నికల దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఓటర్ జాబితాల సవరణపై కసరత్తు ప్రారంభమవడం ద్వారా ఎన్నికల వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. దాదాపు ఏడాది కాలంగా ఎన్నికలు లేకుండా కొనసాగుతున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రాజకీయ చైతన్యం తిరిగి పుంజుకుంటోంది. పురపాలక ఎన్నికలు స్థానిక రాజకీయాలకే కాదు, రాష్ట్ర రాజకీయాలకు కూడా దిశానిర్దేశకంగా నిలవనున్నాయి. మున్సిపల్ చైర్మన్, కార్పొరేషన్ మేయర్ పీఠాల కోసం ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే వ్యూహాత్మక కసరత్తు ప్రారంభించాయి. టికెట్ల ఎంపిక, కులసమీకరణలు, స్థానిక నాయకత్వంపై దృష్టి పెట్టడం మొదలైంది.



- గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం పట్టణ రాజకీయాల్లో పెరిగిన వేడి
- ఓటర్ జాబితాల సవరణతో మొదలైన ఎన్నికల కసరత్తు
- ఏడాది తర్వాత ఎన్నికల బరిలోకి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు
- మున్సిపల్ చైర్మన్, మేయర్ పీఠాలపై పార్టీల ఫోకస్
- అధికార పార్టీ కాంగ్రెస్‌కు పాలనపై ప్రజాభిప్రాయం పరీక్ష
- పట్టణాల్లో పట్టు సాధించేందుకు బీజేపీ వ్యూహాలు
- ప్రజామద్దతు నిరూపించుకోవాలని బిఆర్ఎస్ ప్రయత్నం
- ఎమ్మెల్యేలకు ప్రతిష్టాత్మకంగా మారిన పురపాలక పోరు
- స్థానిక సమస్యలే ఓటర్ల తీర్పుకు కీలకం
- ప్రధాన పార్టీలకు అగ్నిపరీక్షగా మారిన పురపాలక ఎన్నికలు


2లో



### నేడు "కొండగట్టు"చెంతకు

# "పవన్ కళ్యాణ్" రాక..

- పవన్ కళ్యాణ్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- పర్యటన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే సత్యం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాకతో "సందడి"గా కొండగట్టు



సూర్య మల్యాల

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన ఈ నెల 3న జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం పలు అభివృద్ధి పనుల నిర్మాణం భూమి పూజ కోసం పర్యటన ఖరారైంది. ఈ నేపథ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే (మిగతా 2లో)

### టిఫిన్ సెంటర్‌లోని

# చట్నీలో బల్లి

- చట్నీ తిన్న పలువురు కస్టమర్లకు అస్వస్థత
- చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు
- ఇదే టిఫిన్ సెంటర్లో వరుసగా ఇది మూడో ఘటన
- పట్టించుకోని అధికారులు

2లో

సూర్య జగిత్యాల ప్రతినిధి





# ఇక పురపాలక పోరు.. పార్టీలకు అగ్నిపరీక్ష


సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

**- కాంగ్రెస్‌కు పాలనపై ప్రజాభిప్రాయం పరీక్ష**

అధికార పార్టీ కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో ఏర్పడిన అంచనాలు, పాలనపై అభిప్రాయాన్ని పురపాలక ఎన్నికలు స్పష్టంగా చూపించనున్నాయి. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ తన పట్టు సాధించగలిగితే, రానున్న రాజకీయ పోరాటాలకు అది బలాన్నిస్తుంది.

**- బీజేపీకి పట్టణాల్లో పట్టు పెంచుకునే అవకాశం**

మరోవైపు బీజేపీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ముఖ్యంగా ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో పట్టణ ప్రాంతాల్లో బీజేపీ ప్రభావాన్ని పెంచే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అధికారాన్ని దక్కించుకోవడం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలన్న లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోంది.




**- బిఆర్ఎస్‌కు ప్రజామద్దతు పరీక్ష**

అలాగే బిఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని తిరిగి పరీక్షించుకునే అవకాశంగా మారనున్నాయి. గత ఎన్నికల్లో ఎదురైన పరిస్థితుల తర్వాత పట్టణ ప్రజల్లో పార్టీకి ఇప్పటికీ మద్దతు ఉందా లేదా అన్నది ఈ పురపాలక ఎన్నికల ఫలితాల ద్వారానే తేలనుంది. అందుకే స్థానిక నేతల పునర్వ్యవస్థీకరణ, కేడర్ బలోపేతంపై పార్టీ దృష్టి సారించింది.

**- ఎమ్మెల్యేలకు ప్రతిష్టాత్మక పోరు**

పురపాలక ఎన్నికలు ప్రతి నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలకు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. తమ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లపై ఆధిపత్యం సాధించడం ద్వారా రాజకీయ బలం పెంచుకోవాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యేలు రంగంలోకి దిగుతున్నారు. అభ్యర్థుల ఎంపిక, కుల-సామాజిక సమీకరణలు, స్థానిక సమస్యలపై పట్టు ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. మొత్తంగా చూస్తే రానున్న పురపాలక ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ వంటి ప్రధాన పార్టీలకు అగ్నిపరీక్షగా మారనున్నాయి. పట్టణ ప్రాంతాల్లో అధికారం దక్కించుకోవడం ద్వారా భవిష్యత్తు రాజకీయాలకు బలమైన పునాది వేసుకోవాలని అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. అందువల్ల ఈ ఎన్నికలు కేవలం స్థానిక పాలనకే కాదు, రాష్ట్ర రాజకీయ సమీకరణాలకు కీలక మలుపు తిప్పే అవకాశముంది.

# నేడు "కొండగట్టు"చెంతకు "పవన్ కళ్యాణ్" రాక..

*(మొదటి పేజి తరువాయి)*

మేడిపల్లి సత్యం ఆలయ అధికారులు పోలీసు రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేశారు.. కొండగట్టు ఆంజనేయ స్వామిఆలయం నాచుపల్లి రహదారిలో హెలిప్యాడ్ ను సిద్ధం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ కాకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం దర్శించుకుని ఎన్నికల ప్రచారం వారాహి ప్రచార రథం ద్వారాఇక్కడి నుండి మొదలుపెట్టారు. పవన్ కళ్యాణ్అంజన్న స్వామి భక్తుడు కావడంతో ఈఎన్నికల్లో గెలిచాక తన ఆలయ అభివృద్ధికి కట్టుబడతానని హామీ ఇచ్చారు. కొండగట్టు అంజన్న స్వామి దర్శనం కోసం వచ్చిన సమయంలో ఆలయ అర్చకులు ఆలయ అభివృద్ధికి సహకారం అందించి అభివృద్ధి చేయాలని పవన్ కళ్యాణ్ నుకోరారు. ఈ నేపథ్యంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల్లో గెలిచి ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు.. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో సంప్రదించి తిరుమల తిరుపతి దేవస్థానం నిధులనుండి 35 కోట్ల 19 లక్షల రూపాయల నిధులతో కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో మాల దీక్ష మండపం95వసతి గదుల కోసం నిర్మాణం కోసం నిధులను కేటాయించారు. ఈ నేపథ్యంలో శనివారం జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 95 గదుల వసతి గదులతో పాటు దీక్ష సత్రం కోసం భూమి పూజ నిర్వహించనున్నారు. వసతి గదుల పర్యవేక్షణలో భాగంగా శనివారం కొండగట్టుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటించి అంజన్న స్వామిని దర్శించుకో నున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ఆలయ పోలీసు రెవెన్యూ ఇతర అధికారులతో పనులను పర్యవేక్షించి పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో పవన్ కళ్యాణ్ రాకతో కొండగట్టు ప్రధాన రహదారుల వెంట అభిమానులు ఫ్లెక్సీలతో స్వాగతం ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకుపటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పర్యటన కోసం పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలతో స్వాగతం పలుకుతున్నారు.

**- జనసేనాధిపతి రాక కోసం అభిమానుల ఏర్పాట్లు..**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి ప్రముఖ సినీ హీరో కొణిదెల పవన్ కళ్యాణ్ శనివారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకుని అనంతరం 35 కోట్ల నిధులతో 96 గదుల వసతి గదుల నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ అభిమానులు కొండగట్టు ప్రధాన రహదారి నాచుపల్లి రహదారుల వెంట కొండగట్టు ఆలయం వరకు స్వాగత ఫ్లెక్సీలు అభిమానులు ఘనంగా ఏర్పాటు చేశారు.. దీంతో కొండగట్టు సందడి సందడిగా మారిపోయింది.

# అక్టోబర్ వరకల్లా గుండ్లపల్లి-పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి

**- పెండింగ్ బిల్లుల సత్వర చెల్లింపులు - అసెంబ్లీలో రోడ్లు,భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం**

సూర్య కరీంనగర్

వచ్చే అక్టోబర్ మాసాంతం వరకల్లా గుండ్లపల్లి-పొత్తూర్ డబుల్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి వెంకటరెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నా_రాయణ కోరిక మేరకు గుండ్లపల్లి-పొత్తూర్ డబుల్ రోడ్ నిర్మాణానికి 71 కోట్ల రూపాయలు మంజూరు చేశామని మంత్రి చెప్పారు కొండా పూర్, జంగాలపల్లి, చాకలివారిపల్లి, చొక్కారావు పల్లి,మాదాపూర్, గన్నేరువరం మీదుగా పొత్తూర్ వరకు 21 కిలోమీటర్ల పొడవున ఉన్న సింగిల్ రోడ్ ను డబుల్ లైన్ రోడ్డుగా మార్చి స్టేట్ హైవేతో అనుసంధిస్తు_న్నామన్నారు. గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే విధంగా ఈ రహదారి నిర్మాణం చేపట్టామని మంత్రి వివరించారు. ఈ రహదారి రాజీవ్ రహదారి వద్ద ప్రారంభమై 8 గ్రామాల మీదుగా ఒక వైపు కరీంనగర్ జిల్లా కేంద్రానికి, మరో వైపు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి అనుసంధానమై ఉందన్నారు. ఈ పనిని 24 నెలల్లో పూర్తి చేయాలని ఎంఎస్ రియల్ కన్ స్ట్రక్షన్స్ తో ఒప్పందం చేసుకున్నామని, సదరు కాంట్రాక్టర్ ఇప్పటి వరకు 3.5 కిలోమీటర్ల పొడవున పని పూర్తి చేశారని,అలాగే కిలో మీటర్ పొడవున



కాంక్రీట్ రహదారి పనులు జరిగాయని, జరిగిన పనుల విలువ రూ 10.50 కోట్ల మేరకు ఉంటుందని, మిగితా పనులు వివిధ దశల్లో ఉన్నాయని మంత్రి చెప్పారు. డబుల్ రోడ్ నిర్మాణంలో జాప్యం గురించి తన దృష్టికి వచ్చిన వెంటనే అధికారులతో సమీక్షించి 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయమని ఆదేశించినట్టు చెప్పారు. కాంట్రాక్టర్ కమాలుద్దీన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని ,అతనికి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే ఇప్పిస్తానని మంత్రి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కవ్వంపల్లికి హామీ ఇచ్చారు.

# టిఫిన్ సెంటర్‌లోని చట్నీలో బల్లి

సూర్య జగిత్యాల ప్రతినిధి



జగిత్యాలలోని పలు టిఫిన్ సెంటర్ లలో అల్పాహారం చేయడానికి వెళితే టిఫిన్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో టిఫిన్ లో బొద్దింకలు, జెర్రీలు, బల్లులు ప్రత్యక్షం అవుతున్నాయి. ఇది గుర్తించకుండా టిఫిన్ చేస్తున్న కస్టమర్లు ఆసుపత్రుల పాలవుతున్నారు. టిఫిన్ సెంటర్ లలో ఇంత జరుగుతున్నా అధికారులు మామూలుగా తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తా వద్దగల శివ సాయి టిఫిన్ సెంటర్లో శుక్రవారం మధ్యాహ్నం వినియోగదారులు టిఫిన్ చేస్తున్న క్రమంలో చట్నీలో బల్లి మృతి చెంది కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. ఆ చట్నీ తిన్న వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని సంబంధిత ఆస్పత్రి వైద్యులు ధ్రువీకరించారు. చికిత్స పొందుతున్న వారిలో అశ్వినీ , లక్ష్మి, మంగ, శిరీష, నక్క లావణ్య, అన్విక, చంద్రయ్య, తిరుపతి, రాజశేఖర్, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. గత ఏడాది కాలంలో వరుసగాఇదే టిఫిన్ సెంటర్ లో ఇల జరగడం 3 వ సారి కావడం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబధిత టిఫిన్ సెంటర్ పై ఇక నైనా అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## డిటిఎఫ్ జిల్లా విద్యా సదస్సును విజయవంతం చేయండి

సూర్య, హుజురాబాద్

ఈనెల 4న హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్ లో జరగనున్న డిటిఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరామ్ చక్రధర్ అన్నారు. ఈ సదస్సులో తెలంగాణ రైసింగ్ 2047 విద్యారంగం అనే అంశంపై రాజకీయ విశ్లేషకులు, వీక్షణం పత్రిక ప్రధాన సంపాదకులు ఎన్. వేణు గోపాల్, ఎమ్మెల్సీ ఎం. కోదండరాం లు ప్రసంగిస్తారని అన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి, అధ్యాపకులు జ్వాల, ప్రధాన సంపాదకులు డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొంటారని అన్నారు. డిటిఎఫ్ నాయకులు ఈశ్వర్ రెడ్డి పదవీ విరమణ సన్మాన సభ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ అధ్యక్షులు బండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి. తిరుపతి రెడ్డి, విద్యా పరీక్ష కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రత్నం, అల్లి శ్రీనివాస్, కనక వెంకటస్వామి, మల్లేశం, సత్యరాజ్, మహేందర్ రెడ్డి, సతీష్, విక్రమ్, పద్మశ్రీ భాస్కర్, రాజేష్, శంకర్, వెంకట్రాజం, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కమ్మేసిన 'ఊటీ' చలి...

**- మంచు దుప్పటిలో గ్రామాలు....!!**

సూర్య, వీణవంక

వీణవంక మండల కేంద్రం ఒక్కసారిగా ఊటీని తలపించింది. గత రెండు రోజులుగా మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, శుక్రవారం ఉదయం మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు దట్టమైన పొగమంచుతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే మంచు తెరలు అలుముకోవడంతో స్థానికులు కశ్మీర్ లేదా ఊటీలో ఉన్నామా అన్న అనుభూతికి లోనయ్యారు. దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాధారణంగా సూర్యోదయం తర్వాత వెలుగు వచ్చే సమయానికి కూడా రోడ్లు కనిపించని పరిస్థితి నెలకొంది. ఉదయం 9 గంటల వరకు కూడా వాహనదారులు తమ వాహనాల హెడ్ లైట్లు ఆన్ చేసుకునే ప్రయాణించాల్సి వచ్చింది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రధాన రహదారులపై వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పొగమంచు ధాటికి ఉదయం వాకింక్ కు వెళ్లే వారు, పనులకు వెళ్లే కార్మికులు చలితో వణికిపోయారు. సాధారణంగా దట్టమైన పొగమంచు ఢిల్లీ లేదా ఉత్తరాది రాష్ట్రాల్లో కనిపిస్తుంటుంది. ఈ ప్రాంతంలో ఈ స్థాయిలో మంచు కురవడం పై స్థానికుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. "ఇక్కడ ఎప్పుడూ లేని విధంగా మంచు కురుస్తోంది, చూడటానికి చాలా బాగున్నా.. బయటకు రావాలంటే భయమేస్తోంది" అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ వాతావరణ మార్పుల దృష్ట్యా రహదారిపై ప్రయాణించే వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు వెల్లడించారు.



# డ్రైవింగ్‌లో సీట్ బెల్ట్ తప్పని సరి

**- జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్**

**- రోడ్డు మాసోత్సవాల సందర్భంగా వాహనాల తనిఖీ**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

డ్రైవింగ్‌లో సీట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ సిబ్బంది శుక్రవారం వేములవాడ కమాన్ వద్ద కార్లను తనిఖీ చేశారు. ఈ సందరరేగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కార్ల వాహనదారులు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం తాగి నడపవద్దని, రాంగ్ రూట్‌లో వెళ్లకూడదని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. స్పీడ్ కంట్రోల్‌లో ఉండాలని, వాహనం రివర్స్‌లో వెళ్లేప్పుడు తప్పనిసరిగా వాహనం కింద, వెనుక గమనించాలని పేర్కొన్నారు. సీటు బెల్టు పెట్టుకుని వాహనాన్ని నడిపిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. సీటు బెల్ట్ ధరించకుండా వాహనాలను నడిపిన వారికి దాని ప్రాముఖ్యత గురించి తెలిపారు. వాహనాలకు వాహన భద్రతా స్టిక్కర్లు అతికించారు. సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనం నడుపుతామని వాహనదారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటార్ వాహనాల సహాయక తనిఖీ అధికారి రజిని, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్లలో కమ్మేసిన పొగ మంచు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంను దట్టమైన పొగ మంచు కమ్మేసింది. ఉదయం ఎనిమిది గంటలు కావస్తున్న ఎదురుగా మనిషి నిలబడ్డ కనబడని పరిస్థితి ఏర్పడింది.సిరిసిల్ల పట్టణంలో ఉదయం 8 గంటలకు సూర్యుడు ఉదయించాల్సిన సమయంలో పొగ మంచు దట్టంగా వ్యాపించింది.ఎదురుగా నిలబడ్డ మనిషి కనబడని పరిస్థితి ఏర్పడింది. వాహనదారులు లైట్లు వేసుకొని పోవలసి వచ్చింది. పెద్ద ఎత్తున పట్టణాన్ని తెల్లటి దుప్పటిలా కప్పేసినట్లు పొగ మంచు దర్శనమిచ్చింది.పొగ మంచు వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పొగ మంచు భారీగా ఉన్న నేపథ్యంలో వాహనదారులు,ప్రయాణీకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలో మార్పులు ఏర్పడడంతో చలి తీవ్రత పెరుగుతుంది.ముఖ్యంగా వ ృద్ధులు ఎండ పోడుకు ఉన్నప్పుడే బయట సంచరించాలని అధికారులు సూచిస్తున్నారు.

# వ్యాధులపై అవగాహన కల్పించిన మెడికవర్ వైద్యులు



**సూర్య సిరిసిల్ల టౌన్**

చలికాలంలో గుండెపోటు,బ్రెయిన్ స్ట్రోక్, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ వైద్యులు తెలిపారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో చలికాలంలో వచ్చే వివిధ వ్యాధులపై వారు మాట్లాడారు.చలితో రక్తం చిక్కగా మారడం,రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల గుండె, మెదడుపై ఒత్తిడి పెరిగి గుండె, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుందని వివరించారు.చలికాలంలో ఆల్కహాల్ సేవించడం, తక్కువగా నీళ్లు తాగడం ప్రమాదకరమని,షుగర్, బీపీ స్థాయులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. వృద్ధులు,పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, హైరిస్ పేషెంట్లలో చిన్న ఇన్‌ఫెక్షన్స్ సంజులాగా తయారై ప్రాణాపాయ స్థితిలోకి వెల్లే ప్రమాదముందన్నారు.స్వంత వైద్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడాలన్నారు. ఎలాంటి ఎమర్జెన్సీ వ్యాధులకైనా మొదటి గంట గోల్డెన్ అవర్ అని ఆసమయంలో ఆసుపత్రికి తీసుకువస్తే రిస్క్ తక్కువగా ఉండి ప్రాణాలు కాపాడేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు.మెడికవర్ ఆసుపత్రిలో మల్టీ ఆర్గన్ ఫెయిల్యూర్ కేసులకు చికిత్స అందించేందుకు అర్హత కలిగి 24 గంటల పాటు పనిచేసే 45 మంది వైద్యులు,క్రిటికల్ కేర్ వైద్యులతో కూడిన 5 ఐసీయూలు, ఎమర్జెన్సీ టీం కలిగిన ప్రత్యేక ఎమర్జెన్సీ విభాగం,30 మంది కన్సల్టెంట్లు, డయాలసిస్,సిటీస్కాన్,ఎంఆర్ఐ వంటి సదుపాయాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని తెలిపారు.మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపెందర్ రెడ్డి,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, ఎమర్జెన్సీ ఫిజీషియన్ డాక్టర్ సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ కోట కరా?కర్,లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

# కోరం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం కోరేంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారిని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో  ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ  ఉపసర్పంచ్ స్వామి రెడ్డి, వార్డు సభ్యులు గడ్డం రేణుక, డబ్బు రాద, ఎర్రగడ్డం శైలజ, మాజీ ఎంపీటీసీ డబ్బు మమత సుజన్ రెడ్డి,జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షుడు గడ్డం తిరుపతి రెడ్డిలను ఘనంగా సన్మానించారు.

# ఇల్లంతకుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధనే లక్ష్యం

**- ఈ నెల 5న నిరాహార దీక్ష చేస్తా - సామాజిక ఉద్యమకారుడు సావనపెల్లి రాకేష్**

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలంలో ఎన్నో ఏళ్లుగా డిగ్రీ కళాశాల లేకపోవడంతో మారుమూల మండలమైన ఇల్లంతకుంట విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్న పట్టించుకోని నాడు ఉమ్మడి రాష్ట్రంలో, నేడు తెలంగాణ రాష్ట్రంలో పాలకులు పట్టించుకోకాపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 5 న నిరాహార దీక్ష చేపడుతానని సామాజిక ఉద్యమకారుడు సావనపెల్లి రాకేష్ శుక్రవారం ప్రకటన విడుదల చేశాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నుండి మొదలుకొని మండలములోని అన్ని గ్రామాల గుంతలరోడ్లను బిటి రోడ్డు (డబల్ రోడ్డు) ఇల్లంతకుంట నుండి కరీంనగర్ వెళ్ళడానికి వంతడుపుల,కందికట్కూర్, పొత్తూరు మీదుగా మల్లాపూర్ వరకు మంజూరు చేయాలని, మండలములోని అన్ని వర్గాల విద్యార్థులకు ఇంటర్ తర్వాత చదువుకోవడానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలనీ,అన్ని గ్రామాల యువకులతో ఐక్య వేదిక ఏర్పరచి నా నాయకత్వాన వారం రోజులు నిరాహార దీక్షలను చేపట్టాము వివిధ గ్రామాల నుండి యువకులు, విద్యార్థులు, ప్రజలు పూర్తి స్థాయిలో దీక్షకు సంఘీభావం ప్రకటించారు.పట్టుదలతో బిటి రోడ్డు నిర్మాణం, మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి,ఇల్లంతకుంట బస్టాండ్‌లో తాత్కాలిక మరుగుదోడ్లు సాధించినట్లు తెలుపుతూ, సమస్యల సాధనలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో డా "బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవరణలో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలనీ ప్రజా సమస్యల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్షకు చేపడుతున్నట్టు వివరించారు. మండలములోని అన్ని గ్రామాల మేధావులు, యువకులు, విద్యార్థులు, ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

# ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- 3న ఆటోడ్రైవర్ల 'చలోఅసెంబ్లీ'**

**- ఆటో యూనియన్ అధ్యక్షుడు గొడుగు సంజీవ్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న 'అసెంబ్లీ ముట్టడి'కి ఆటో డ్రైవర్ల జేఏసీ పిలుపునిచ్చింది. ఈ మేరకు వీర్నపల్లి మండల కేంద్రంలో ఆటో సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు గొడుగు సంజీవ్ మాట్లాడుతూ... ఆటో కార్మికులను రేవంత్ సరార్ మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల బతుకులు ఆగమయ్యాయని నిప్పులు చెరిగారు. ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12వేలు ఇస్తామని కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దొంతనవేని లింబాద్రి, ఆటో యూనియన్ సభ్యులు నరసయ్య, హన్ను, సంపత్, సిద్దు పాల్గొన్నారు.

# అధికారులను మర్యాద పూర్వకంగా కలిసిన చిక్కుడువానిపల్లె సర్పంచ్

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల స్థాయి అధికారులను చిక్కుడువానిపల్లె సర్పంచ్ చింతమడక కళ్యాణ్, ఉప సర్పంచ్ చిక్కుడు సత్యం, పాలకవర్గం శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండి ఫారుఖ్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శశికళ, పోలీస్‌ఎ స్టేషన్‌లో ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్‌లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించారు. వీరిలో కంకటి తిరుపతి, కంకటి మొండయ్య, చిక్కుడు కనుకయ్య, బోయిన కనుకయ్య తదితరులు వున్నారు.



# కొండాపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

**- 60 పశువులకు గరకోశ చికిత్స**

**సూర్య కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గరకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 50 గేదెలు, 10 ఆవులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ సాహితీ,సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్, ఉపసర్పంచ్ రాజిరెడ్డి గోపాల మిత్రులు, పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్‌పై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం

## - 8మంది కౌన్సిలర్లను గెలిపిస్తే జగిత్యాల తిరుగులేని శక్తిగా ఎంఐఎం పార్టీ
## - నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పిలుపు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఎంఐఎం పార్టీదే మాత్రమే సూపర్ పవర్ అని, ఎంఐఎం మద్దతు లేనిదే ఆకు కూడా కదలదని, రాష్ట్ర రాజకీయాల్లో ఎంఐఎం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్తులో ఎంఐఎం పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా శ్రమించాలని, హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే, యూత్ ఐకాన్ మాజీద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ని ఒక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సదస్సులో మాజీద్ హుస్సేన్ మాట్లాడారు. ఈ దేశం అందరిదని ఈ దేశంలో అందరికీ సర్వస మాన హక్కులు ఉన్నాయని, ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దేశవ్యాప్తంగా దళిత, ముస్లింల అభ్యున్నతి కోసం బడుగు బలహీన వర్గాల గొంతుకగా పార్లమెంట్ వేదికగా పోరాడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో ఏమూలలకు ఎలాంటి అన్యాయం జరిగిన పేదల పక్షాన పార్లమెంట్లో అధికార పక్షాన్ని నిలదీసిన దమ్మున్న నాయకుడు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అని పేర్కొన్నారు. అందుకే ఎంఐఎం పార్టీని దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు నమ్ముతూ పార్టీని ఆదరిస్తున్నారని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల నుంచి 10 స్థానాల్లో ఎంఐఎం పార్టీ పోటీ చేయబోతుందని, కనీసం 8స్థానాల్లో విజయం సాధించి మున్సిపల్ కౌన్సిల్‌పై ఎంఐఎం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. పేదల అభ్యున్నతి కోసం, దళిత, ముస్లిం, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సమాజ హితం కోసం ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలో ఎంఐఎం పార్టీలో నిబద్ధత కలిగిన వ్యక్తులకు, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే యువకులకు, ఎంఐఎం పార్టీలో ఎప్పుడు తలుపులు తెరిచి ఉంటాయని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు గుర్రాలను అన్వేషించి, పార్టీ ద్వారా ప్రత్యేక టీమ్ తో సర్వే నిర్వహించి, సర్వే ఆధారంగా, ప్రజా మద్దత్తు ఉన్న నేతకు, ప్రజలు కోరుకున్న వారికి టికెట్లు కేటాయిస్తామన్నారు. ఆయా డివిజన్లో మెజారిటీ ప్రజల అభీష్టం మేరకే కౌన్సిలర్ టికెట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జగిత్యాల, కరీంనగర్ ఎంఐఎం పార్టీ నాయకులు, సుమీరుద్దీన్ ఆజాద్. మాజీ కౌన్సిలర్ రాజీ. శానవాసం ఖాన్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యాబోధనకై కృషి చేయాలి

## - జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతీ ఉపాధ్యాయుడు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ రాజా గౌడ్ పిలుపునిచ్చారు. స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రాజగౌడ్ జిల్లా విద్యాధికారి కె. రాముతో కలిసి ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యార్హతలు, శిక్షణ, బోధనా నైపుణ్యాలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారని, వారి భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర?త సాధించడంతో పాటు, జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విద్యా సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేస్తూ,విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు జిల్లా విద్యా శాఖ కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్,ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష, ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా బాధ్యులు బండి శ్రీనివాస్, గుండెల నరేష్, పూరచందర్, తిరుపతి చారి, నంద్యానాయక్ అలాగే వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిరిపురం రాజేష్, విద్యామని కృష,కొండెరి గంగాధర్,జమీరొద్దీన్, అన్నం మహేష్, తిరుపతి రెడ్డి, మురళి ఉన్నారు.

# జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**




రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణలను రక్షించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈసందర రేగా రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర రేగా జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అవగాహన,వేగ నియంత్రణ, ట్రాఫిక్ సంకేతాల పాటింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన చౌరస్తాలు, బస్టాండ్‌లు తదితర ప్రజా రద్దీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయనున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్పీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్,ఎంవిఐ ప్రమీల, రవాణా శాఖ మెంబర్ శ్రీనివాస్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్ముకున్న పొగ మంచు...

## - ఉదయం ఎనిమిదైనా కనబడని సూర్యుడు
## - వాహనదారులకు ఇబ్బందులు

**సూర్య మెట్‌పల్లి**



కోరుట్ల నియోజకవర్గం లోని పలు గ్రామాలను శుక్రవారం పొగ మంచు కమ్మేసింది.నియోజకర్గం ఊటీని తలపించింది. ఉదయం 8 గంటలు దాటిన సూర్యోదయం కనిపించలేదు వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణం సాగించారు. ఒకవైపు చలి తీవ్రత, మరోవైపు పొగ మంచుతో వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. వృద్ధులు, పిల్లలు చలి తీవ్రతకు ఇంట్లో నుండి బయటకు రావడానికి జంకుతున్నారు.ప్రధాన రహదారులతో పాటు పచ్చని పంట పొలాలు,చెరువు, సరస్సుల చుట్టూ కమ్ముకున్న మంచు తెరల అందాలు చూపరులను ఆకట్టుకున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉండటంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఆలస్యంగా పొలాలకు చేరుకున్నారు.వాతావరణ శాఖ సమాచారం ప్రకారం మరో రెండు రోజుల పాటు ఇదే తరహా వాతావరణం కొనసాగవచ్చని అంచనా. ప్రజలు అనవసర ప్రయాణాలు నివారించాలని, వాహనాలు నడిపేటప్పుడు హెడ్‌లైట్లు ఉపయోగించి జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ తహసీల్ధార్ కార్యాలయా న్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ బి ఎస్ లత శుక్ర వారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యా లయ సిబ్బందితో సమావేశమై పలు కీలక అంశాలపై సమీక్ష నిర్వహిం చారు. ప్రధానంగా సెక్షన్ 22ఏ అమలు పరిస్థితి, మైనర్ ఇరిగేషన్ సర్వే ప్రగతి, ఓటర్ లిస్ట్‌లో మ్యాపింగ్, కొత్తగా ఓటర్లను జోడించే ప్రక్రియ సంబంధించి గ్రామాల వారీగా జీపీవోలో నమోదైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ అంశాలలో పనులు నిర్దేశిత గడువులో వేగవంతంగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు మరియు సిబ్బందికి స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఖచ్చి తమైన డేటా నమోదు చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార దర్శకంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ సుజాత,సంబంధిత అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ


**సూర్య మేడిపల్లి**



జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా జగిత్యాల జిల్లాలోని 20 కృషి సఖిలకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగింది. ఐదు రోజులుగా జరిగే ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 6న ముగుస్తుంది అని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సాజిద్ అలీ తెలిపారు. జన వికాస ఎన్జీవో తరపున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, భీమారం మండల వ్యవసాయ అధికారి కీర్తి, జన వికాస ఎన్జీవో సంపత్, ఏఈఓ మంజుల, రాధలు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన అటెండర్‌కు ఘన సన్మానం

**సూర్య,రాయికల్ 2**



రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన అటెండర్ తలారి కొల్లూరి పెద్ద భీమయ్య దంపతులను ప్రజా ప్రతినిధులు, అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి,మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ శ్యామల, ఉపాధ్యాయులు వేముల మధు, కల్వకోట కార్తీక్, వేమూగంటి గిరిధర్, అంతడుపు గంగారాజం, రాపర్తి నర్సయ్య, కొండూరి రజినీకాంత్, సిద్దె గంగా రాజంలు పాల్గొన్నారు.

### వేదవ్యాస పాఠశాలలో

# పూర్వ విద్యార్థినికి ఘన సన్మానం

**- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి - మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్**

**- సాయి ప్రణవిని ఆదర్శంగా తీసుకోవాలి - మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేద వ్యాస పాఠశాలలో పూర్వ విద్యార్థిని ఏలగందుల సాయి ప్రణవి తమిళనాడు రిం ఫైర్ అండ్ ఎయిర్ ఫైల్స్ బెంచ్ రెస్ట్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఓపెన్ నేషనల్ మల్టీ టార్గెట్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 2025 షూటింగ్ లో కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా ఎలగందుల సాయి ప్రణవిని వేదవ్యాస పాఠశాలలో కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సర్పంచ్ బంగారి రమేష్ ముఖ్యఅతిథిలుగా హాజరై క్రీడాకారిణి సాయి ప్రణవిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఇటీవల విశాఖపట్నం లో జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించిన 15 మంది విద్యార్థులను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్రమశిక్షణగా నైపుణ్యాలని నేర్చుకుని మెరుగుపరుచుకుంటే భవిష్యత్ తరాలకు ఉత్తమ క్రీడాకారులను, పౌరులను అందించవచ్చన్నారు. క్రీడలు శారీర దారుఢ్యానికే కాకుండా మానసిక వికాసానికి కూడా తోడ్పడుతాయన్నారు. క్రీడా కారిణి సాయి ప్రణవిని మండల విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాల కోసం కృషి చేయాలన్నారు. ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులతో పాటు గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అబాకస్,క్విజ్,డాన్స్, చెస్, కరాటే పోటీల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచేలా చేస్తున్న వేదవ్యాస హై స్కూల్ యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి సుధాకర్, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష,నాయకులు గోలి నరేష్, అన్వేష్, దుస్స సదయ్య, తాండ్ర సురేష్, కల్వల శ్యామ్ పాల్గొన్నారు.






## గిన్నిస్ వేదికపై మెరిసిన శ్రీవాణి పాఠశాల విద్యార్థిని ఇవాని

**- కూచిపూడిలో అదుతే ప్రతిభ**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో స్థానిక 8వ కాలనీలోని శ్రీవాణి పాఠశాలకు చెందిన విద్యార్థిని అదుతే ప్రతిభను కనబర్చిందని పాఠశాల ప్రిన్సిపల్ మానస తెలిపారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సృష్టించిన ఈ కార్యక్రమంలో పాఠశాలకి చెందిన రెండో తరగతి విద్యార్థిని ఇవాని పాల్గొని అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థిని ఇవానిని ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపల్ మానస, ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు సహా పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినికి అభినందనలు తెలిపారు.



## జనవరి 5న అన్ని వ్యాధులకు ఉచిత ఆపరేషన్లు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ప్రముఖ కార్పోరేట్ ఆసుపత్రిలో జనవరి 5న అన్ని రకాల వ్యాధులకు,ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు కూడా ఉచిత ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో క్యాన్సర్, థైరాయిడ్, గుండె, మెదడు,లివర్,కిడ్నీ,కళ్ళు, ముక్కు,చెవి, నరాల సంబంధిత వ్యాధులు, రొమ్ము గడ్డలు,చీము గడ్డలు,హెర్నియా,సెల్యులైటిస్,హైడ్రోసీల్,పిత్తాశయం, ఫిస్టులా, పైల్స్,ఫిషర్,కొవ్వు గడ్డలు,గరసేంచి సంబంధిత వ్యాధులు,చిన్న పిల్లలకు సంబంధించిన వ్యాధులతో పాటు శరీరంలోని అన్ని అవయవాలకు సంబంధించిన శస్త్రచికిత్సలు పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆపరేషన్ చేయించుకునే రోగులకు ఉచిత భోజన వసతులు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి రోగులను రెండు నుంచి మూడు రోజుల పాటు ఆసుపత్రిలో ఉంచి మెరుగైన చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలనుకునే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్, 3 కలర్ ఫోటోలు, రేషన్ కార్డ్ కలర్ జిరాక్స్ తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. మరిన్ని వివరాల కోసం 9652664118 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఐటిఐ గ్రౌండ్ పెద్దపల్లి వాకర్స్ అసోసియేషన్ వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య అధ్యక్షతన అసోసియేషన్ సభ్యులందరి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ 304 ప్రథమ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు చేతుల మీదుగా చేశారు. ఈ కార్యక్రమంలో ఇదే డిస్ట్రిక్ట్ 304 కరీంనగర్ ఎలెక్ట్ గవర్నర్ అయిన గుడిపాటి వెంకటరమణారెడ్డి, గొట్టే ముక్కుల రవీందర్ క్యాబినెట్ సెక్రటరీ, బుర్ర జగదీష్ గౌడ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,అన్నెడి వెంకటరెడ్డి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, క్యాబినెట్ జైంట్ సెక్రటరీ రాచకట్ల నరసింహస్వామి, జోనల్ చైర్ పర్సన్ సయ్యద్ అతికులతో పాటు జూనియర్ కాలేజీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కే శ్రీనివాస్,కలిసి ఉంటే కలదు సుఖం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులైన తిర్రి తిరుపతి మరియు ఐటిఐ గ్రౌండ్ వాకర్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ రాజమల్లు, ఉపాధ్యక్షులైన గుంటి కుమారస్వామి, కోశాధికారి దీటి సతీష్, సంయుక్త కార్యదర్శి అలుగుబెల్లి కృషా?రెడ్డి మరియు మూడు అసోసియేషన్ల సభ్యుల పాల్గొన్నారు. కొత్తగా ఏర్పడ్డ "దాత్రిమహిళా వాకర్స్ క్లబ్" మహిళా ప్రతినిధులను గవర్నర్ అయిన సుధాకర్ రావును సన్మానించారు.

## ఈత చెట్టు మీద నుంచి జారిపడ్డ గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పేరపల్లికి చెందిన తోడేటి చిన్న కనకయ్య అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి గాయాల పాలయ్యారు. వివరాలకు వెళితే కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు తోడేటి చిన్న కనకయ్య గీత వృత్తిలో భాగంగా గురువారం సాయంత్రం ఈత చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా అది గమనించిన తోటి గీత కార్మికులు హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చెట్టుపైనుండి కిందపడిన గీత కార్మికునికి ప్రభుత్వ పరంగా ఎక్స్‌గ్రేషియా ఇప్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య,పేరపల్లి గీత కార్మికులు కోరారు.

## పల్లవి స్కూల్ లో 4 న
## పెద్దపల్లి జిల్లా సబ్ జూనియర్ ఖో ఖో జట్టు ఎంపిక

**సూర్య - పెద్దపల్లి రూరల్**

జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సబ్ జూనియర్ ఖో ఖో జట్టు ఎంపిక కొరకు సెలక్షన్ ట్రయల్స్ జనవరి 4న నిర్వహించనున్నారు. పెద్దపల్లి జిల్లాలోని పల్లవి స్కూల్ ఉదయం 10 గంటల నుంచి ఈ సెలక్షన్స్ నిర్వహించనున్నామని జిల్లా ఖో ఖో సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. లక్ష్మణ్ మరియు డా.వేల్పుల కుమార్ తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన క్రీడాకారులకు భోజన వసతి కూడా పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి ఏర్పాటు చేయడం జరుగుతున్నదని,ప్రతిభ చాటే క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే పెద్దపల్లి జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నామని పేర్కొన్నారు. పాల్గొనుటకు ఆసక్తిగల క్రీడాకారులు 14 సంవత్సరాల లోపు వయసు కలిగి,ఎత్తు,బరువు,వయస్సు మొత్తం కలిసి 215 పాయింట్లు దాటకూడదని పేర్కొన్నారు. 2012 ఫిబ్రవరి 4 తేదీ తర్వాత జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు. అలాగే సెలక్షన్‌లో పాల్గొను క్రీడాకారులు ఆధార్ కార్డు తీసుకుని రావాలని అసోసియేషన్ సంఘం ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమార్ తెలిపారు.

## జిల్లా స్థాయిలో ముత్తారం కస్తూర్బా బాలికల ప్రతిభ

**సూర్య ముత్తారం**



పెద్దపల్లి జిల్లా స్థాయిలో శుక్రవారం నిర్వహించిన వేస్టేజ్ వెల్త్ ఎగ్జిబిషన్లో ముత్తారం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం బాలికలు ప్రధమ ప్రతిభ కనబరిచారు. కేజీబీవీ బయోసైన్స్ సిఆర్టి తోట రాధిక ఆధ్వర్యంలో వేల్పుల కార్తిక, పాసికంటి రేనా 9వ తరగతి విద్యార్థులు, కలవేన రిషిత ఎనిమిదో తరగతి బాలిక జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచారు. పనికిరాని వస్తువులతో పనికి వచ్చే వస్తువులను తయారుచేసి బాలికలు ఎగ్జిబిషన్లో అందర్నీ అబ్బురపరిచారు. ప్రతిభ కనబరిచిన బాలికలను ఎంఈఓ హరిప్రసాద్, ఎన్‌జీసీఎస్ అంజని కుమార్, ఓదెలు, కేజీబీఎస్ఓ స్వప్న అభినందించారు.

## రైతుల కోసం బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రంగాపూర్ శివారులోని సబ్బితం గ్రామ పరిధిలోని గట్టుసింగారం వెళ్లే దారిలో డి 83 కాలువ వద్ద ఎమ్మెల్యే చొరవ చూపి బ్రిడ్జి నిర్మాణం చేయాలని శుక్రవారం రైతులు కోరారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ డి83 కాల్వ ద్వారా ఎక్కువ నీరు రావడం వల్ల పంట పొలాలు పూర్తిగా మునిగిపోతున్నాయని, అలాగే కరెంటు మోటార్లు తడిచి కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగు సమయంలో కాలువ ద్వారా నీరు ఎక్కువ వస్తే పొలాలకు వెళ్లాలంటే కూడా సమస్యగా మారిందని అన్నారు. వేసిన నాటు, నారుమడులు పూర్తిగా మునిగిపోతున్నాయని తెలిపారు. అలాగే కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారంను తొలగించి, రైతుల పంట పొలాలు పాడవకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుంచు చంద్రమౌళి, చుంచు మల్లయ్య, ఆకుల మల్లయ్య, ఉప్పరి రవీందర్, చుంచు సారయ్య, ఆకుల గట్టయ్య, తాళ్ల నాగరాజు, ఇండ్ల మహేందర్, గుర్రాల హరిశంకర్, ఆకుల శంకర్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన టిబిజికెఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్‌కి టిబిజికెఎస్ నాయకులు బోకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు నాగెల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, మాదారం కేశవరావు,దాసరి మల్లేష్, అల్లం తిరుపతి, సుద్దాల తిరుపతి, సైన్ల సత్యనారాయణ, కొప్పుల సురేష్, చింతపట్ల సతీష్, కొమ్ము సందీప్, కొలిపాక రాజయ్య, మైదం సంజీవ్ పాల్గొన్నారు.



# గ్రామాలలో అభివృద్ధి పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గ్రామాలలో అభివృద్ధి పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలాల్లో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో వివిధ గ్రాంట్స్ క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో 2026 చివరి వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో అవసరమైన నూతన పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, తహసిల్దార్ కార్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రత్యేకంగా పరిగణించి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. గుత్తేదారులు నుంచి టెండర్లు రాని అభివృద్ధి పనులను పరిశీలించి పది రోజులలో ఆ పనులు గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో నూతనంగా పాలకవర్గం ఏర్పాటైన నేపథ్యంలో ఎటువంటి అభివృద్ధి పనులు పంచాయతీ తీర్మానం లేకుండా చేపట్టడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను గ్రామాలలో చేపట్టాలని, వాటికి గ్రామ పంచాయతీ తీర్మానం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ పంచాయతీ రాజ్ టి.ఏ.చక్రవర్తి ఈఈ పంచాయతీరాజ్ శంకరయ్య, డీఈలు అప్పల నాయుడు, రాజమౌళి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై లేదని, రాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో సతమతమవుతోందని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని, లేని పక్షంలో ఉద్యమాల ద్వారా విద్యార్థుల హక్కులు సాధిస్తామని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేవని, బిసి సంక్షేమ హాస్టళ్లు, బాలికల హాస్టల్స్ శిథిలావస్థలో ఉన్నాయని, వాటికి సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చొరవ తీసుకోని మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని కోరారు.

**- మండల నూతన కమిటి**

మండల అధ్యక్షుడిగా బండి నిఖిల్, కార్యదర్శిగా రాపెల్లి రోహిత్, ఉపాధ్యక్షుడిగా కదారి శివాజీ, సహాయ కార్యదర్శిగా కయితాల అవినాష్, కోశాధికారిగా చిన్నోజు రాధాకృష్ణ, సభ్యులు రషద్ బాబా, లక్ష్మణ్, అంజీ, హర్షిత్, వరుణ్, రాము, ఎండి. రెజ్వీన్, శ్రావణ్, శివ, సాయి చరణ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల మహా సభ కేశబోయిన రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఎంఐఎం కృషి

## - బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితోనే మైనారిటీ గురుకులాల అంకురార్పణ జరిగింది

## - సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీలో నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

**సూర్య కరీంనగర్**




తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ 2026 గైడ్స్ ను కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ముఖ్యంగా బాల, బాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో పదవ తరగతి వార్షిక పరీక్ష కీలకమని, ఈ పరీక్షలో ఉత్తీరులు అవ్వడానికి సాలారే మిల్లత్ గైడ్ దోహదపడుతుందని అన్నారు. మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో గత 25 సంవత్సరాల క్రితం ఆల్ ఇన్ వన్ గైడ్లను ఎంఐఎం పార్టీ తరఫున ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు, సాలారే మిల్లత్ తర్వాత, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉర్దూను బ్రతికించడం కోసం ఉర్దూ మీడియం పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం, ముస్లింల విద్య అభివృద్ధి కోసం అమోఘమైనటువంటి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ నగరంలో ఎంఐఎం పార్టీ నగర శాఖ కలిసికట్టుగా నగరవ్యాప్తంగా అనేకమైనటువంటి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం దారుస్సలాం ఏర్పాటు చేసి, ప్రజా సమస్యల ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి దారి చూపడం అభినందనీయమన్నారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ నగర శాఖ చేస్తున్న ప్రజా సేవలను స్పూర్తిగా తీసుకొవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీల సారథ్యంలో...హైదరాబాద్ నగరవ్యాప్తంగా పేద ముస్లింల పిల్లలకు బాసటగా నిలవాలని సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో 20 పాఠశాలలను స్థాపించి, 20 వేల మంది విద్యార్థులకు ప్రతి ఏటా విద్యను ఉచితంగా అందిస్తున్నటువంటి ఘనత వీరికి దక్కుతుందన్నారు. ముస్లిం యువత చెడు వ్యసనాలను మాని ఉన్నతమైనటువంటి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి రాజకీయాల్లో రాణించాలని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. సాలరే మిల్లత్ గైడ్స్ ను దివంగత సుల్తాన్ సలావుద్దీన్ నాడు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈవిద్యా ప్రణాళికను తయారు చేశారని ఆయన గొప్ప సంకల్పంతో నేడు ముస్లింలు క్రీడల్లో, ఉన్నత విద్యలో, సివిల్స్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, గ్రూప్1 వంటి ఉద్యోగాల్లో, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఇటు రాజకీయాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్‌ను కలిసిన మామిడాలపల్లి సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల తహాశీల్దార్ అనుపమ రావును మామిడాలపల్లి గ్రామ సర్పంచ్ రామోజు చంద్రమౌళి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తహాశీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి, కనకం వెంకటస్వామి, గ్రామ జీపీఓ తదితరులు పాల్గొన్నారు.



# సీట్ బెల్టు ధరించడం సురక్షితం

## - ఎంవిఐ కంచి వేణు

**సూర్య, హుజురాబాద్**



కార్లలో, ఇతర వాహనాల్లో ప్రయాణం చేసేటప్పుడు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని, అది సురక్షితం అని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణ శివారులోని పరకాల రోడ్డు క్రాస్ వద్ద సీట్ బెల్ట్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణంలో సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి, ఇది ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుతుందని, తీవ్రమైన గాయాల నుండి రక్షిస్తుంది అని అన్నారు. చట్టపరంగా కూడా ఇది తప్పనిసరని, డ్రైవర్లు, ముందు, వెనుక సీట్లలో ఉన్న ప్రయాణికులందరూ సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వాహనం నుండి బయటకు విసిరి వేయబడకుండా నిరోధిస్తుందని, ఇది మరణాలకు ప్రధాన కారణం అన్నారు. కారు లోపలి భాగాలను ఢీకొనకుండా, లేదా పక్కకు విసిరివేయబడకుండా కాపాడుతుందని, తీవ్రమైన గాయాల ప్రమాదాన్ని సగానికి పైగా తగ్గిస్తుంది అని అన్నారు. డ్రైవింగ్ చేసే వారికి మాత్రమే కాకుండా క్యాబ్స్, టాక్సీ, అద్దె వాహనాల్లో ప్రయాణించేవారికి కూడా వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, హొంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్‌లు జే. అరుణ శ్రీ, డి.వేణు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజా దేవిలతో కలిసి ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ 2002 జాబితా తో ఎస్.ఎస్.ఆర్ 2025 జాబితా సరిచూస్తూ కామన్‌గా ఉన్న పేర్లు మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పట్టణం గ్రామం పరిధిలోని బూత్ స్థాయి అధికారులను రెగ్యులర్గా మానిటర్ చేస్తూ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ కరుణాకర్‌ను సన్మానించిన పలువురు నాయకులు

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వం ద్వారా ఉత్తమ కఠిన సేవ పథకం పొందిన హుజురాబాద్ టౌన్ సిఐ కే.కరుణాకర్‌ను శుక్రవారం పలువురు ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువలతో సత్కరించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల ఓదెలు, నాయకులు తొగరు బుచ్చయ్య, రాయబారపు హరికృష్ణ?, ఓరుగంటూ రమేష్ యాదవ్, బాషవేణి సమ్మయ్య యాదవ్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, బిసి జేఏసీ కన్వీనర్ సందెల వెంకన్న, నాయకులు నడిగోటి రమేష్, కొలిపాక క్రాంతి కుమార్, మంద బిక్షపతి, కెఆర్, ఎర్రబొజ్జ నారాయణ, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్, రాజు, కందుకూరి భాస్కర్, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

# ఈ నెల 5న శ్రీ రామలింగేశ్వరస్వామి జాతరకు కొబ్బరి, లడ్డుల వేలం

**సూర్య. ఇల్లంతకుంట.**


ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లే గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామీ జాతర దగ్గర పడుతున్న నేపథ్యంలో అన్నీ ఏర్పాట్లు చేస్తూ, అందులో బాగాంగానే ఈ నెల 5 న కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర, కొబ్బరి వక్కలు, పుట్నాలు, ఫ్యాలాలు తో పాటుగా ఇతర వాటికి వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం తెలిపింది. ఈ వేలంలో పాల్గొనే వారు 5 వ తేదీన ఉదయం 10గంటలకు ఆలయం వద్దకు రావాలని కోరారు. జంగారెడ్డిపల్లే శ్రీ రామ లింగేశ్వరస్వామి దర్శించుకుంటే కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమై వెరజిల్లుతున్నట్లు భక్తుల నమ్మకానికి ప్రతి సంవత్సరం సంక్రాతి పండుగకు జాతర జరరుగుతుంది. ఇతర జిల్లాల నుండే కాకుండా మహారాష్ట్ర నుండీ కూడా భక్తులు వస్తుంటారు. భక్తులకు అన్నీ విధాల సౌకర్యాలు కల్పించేందుకు ఆలయకమిటి పనులు చేపట్టింది.

# అభ్యర్థుల కోసం పార్టీల వెతుకులాట.

## - చైర్మన్ పదవి రిజర్వేషన్ పై ఉత్కంఠ

**సూర్య, హుజూరాబాద్**

జనవరి చివరిలో గాని ఫిబ్రవరి మొదటి వారంలో గాని మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హుజూరాబాద్ మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా పోటీ చేసే బలమైన అభ్యర్థుల కోసం రాజకీయ పార్టీలు వెతుకులాట ప్రారంభించాయి. హుజూరాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులు ఉండగా గత రెండు పర్యాయాలు మున్సిపాలిటీ చైర్మన్ పదవి గులాబీ పార్టీ నేతలు ఎన్నికై అధికారం చలాయించారు. కాగా మూడవసారి సైతం మున్సిపాలిటీ ఎక్కువ కౌన్సిలర్ స్థానాలను గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామని గులాబీ తమ్ముళ్లు అంటున్నారు. గతంలో కన్నా హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకోవడంతో ప్రణవ్ బాబు నాయకత్వంలో తాము ఎక్కువ కౌన్సిలర్లు గెలిపించుకొని మొదటిసారి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని నాయకులంటున్నారు. హుజురాబాద్ లో బిజెపికి పట్టు పెరగడంతో గతంలో కన్నా ఎక్కువ స్థానాలు గెలిచి చైర్మన్ పీఠం వారు



అంటున్నారు. కాగా బయటకు రాజకీయ పార్టీల నాయకుల ప్రకటనలు ఎలా ఉన్నప్పటికీ వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. మొన్నటి కౌన్సిల్లో కారు పార్టీ కౌన్సిలర్ల బలం ఉన్నప్పటికీ తిరిగి అందరూ విజయం సాధిస్తారా.!? లేదా ..? అన్న చర్చ పార్టీలో పట్టణంలో బలంగా వినిపిస్తుంది. ప్రజలకు దగ్గరగా ఉండి వారి కి అందుబాటులో ఉన్న నాయకులు మాత్రమే గెలిచే అవకాశం ఉందని మిగతావారు ఏ పార్టీ అయినా విజయం సాధించే అవకాశాలు తక్కువగా ఉన్నాయని నాయకులు అంతర్గతంగా మాట్లాడుకుంటున్నారు. కాంగ్రెస్ బిజెపి బి ఆర్ ఎస్ పార్టీల అధిష్టానం మాత్రం కొన్ని వార్డుల్లో తమ పార్టీకి చెందిన వారు బలహీనంగా ఉన్న అభ్యర్థుల స్థానంలో బలమైన అభ్యర్థుల కోసం వేట కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల లో టికెట్ల కోసం పోటీ ఎక్కువగా ఉంది. టికెట్లు రాని వారు పక్క పార్టీలోకి తొంగి చూస్తున్నారు. మరి కొంతమంది ముందు జాగ్రత్తలో భాగంగా మా పార్టీలో టికెట్ రాకుంటే మీరు టికెట్ ఇవ్వాలని ఇతర పార్టీ అధిష్టానానికి సమాచారం ఇస్తున్నారు. కాక చైర్మన్ పదవి రిజర్వేషన్ ఏ వర్గానికి లభిస్తుందో అన్న చర్చ మాత్రం రాజకీయ పార్టీల్లో బలంగా వినిపిస్తుంది. చైర్మన్ పదవి ఎస్సీ వర్గానికి వస్తే ఏం చేయాలి? బీసీ జనరల్ వస్తే ఏం చేయాలి అనే విషయం పై టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో తీవ్రంగా చర్చ చేస్తున్నాయి. ఏది ఏమైనా రాజకీయ వేడి హుజురాబాద్ లో పెరిగిందని చెప్పవచ్చు.

# పొగమంచుతో కమ్ముకున్న ఉదయం..

## - వాహనాలకు అంతరాయం

**సూర్య కరీంనగర్**

శుక్రవారం ఉదయం ఒక్కసారిగా కమ్ముకున్న ఘనమైన పొగమంచు కారణంగా పరిసర ప్రాంతాలు పూర్తిగా కనిపించకుండా పోయాయి. ఎక్కడ చూసినా పొగమంచు వ్యాపించి ఉండటంతో వాతావరణం మారిపోయినట్లు అనిపించింది. ఇలాంటి పరిస్థితిని ఇంతకుముందు చూడలేదని పలువురు ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉండటంతో రహదారులపై ప్రయాణిస్తున్న వాహనాలు కనిపించక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం పూట ప్రయాణాలు సాగించేవారు జాగ్రత్తగా వాహనాలు నడపాల్సి వచ్చిందని తెలిపారు.







# గ్రామాలలో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామాలలో పారిశుధ్య%శీ% పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఇండ్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సాంకేతిక సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించామని, ఏఈ లు ఇండ్ల గ్రౌండింగ్ పై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పీడీ హౌసింగ్ కు రిపోర్ట్ పంపాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నరేగా చెల్లింపులు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. నరేగా సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వివరాలు వెంటనే నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. నరేగా సిబ్బంది అటెండెన్స్ పక్కగా



నమోదు చేయాలని అన్నారు.పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు 45 రోజుల లోగా ఎన్నికల వ్యయ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని లేని పక్షంలో అభ్యర్థి పై అనర్హత వేటు పడే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన ప్రతి ఒక్కరు ఎన్నికలు ముగిసిన 45 రోజుల లోపు ఎన్నికల వివరాలను సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు .పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణకు మండల పంచాయతీ అధికారులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో ఓపెన్ ప్రదేశాలలో చెత్త ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. పంచాయతీలలో అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం జరిగితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులను విధుల నుంచి తొలగించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామాల పరిధిలో అక్రమ నిర్మాణాలు జర్గకుండా చూడడం పంచాయతీ కార్యదర్శుల బాధ్యతని కలెక్టర్ తెలిపారు. అక్రమ నిర్మాణాలకు ఎటువంటి విద్యుత్, త్రాగు నీటి కనెక్షన్లు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. గ్రామాలలో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో వాచ్ అండ్ వార్డ్ నిధులు ఎవరికి మంజూరు చేస్తున్నాం, అక్కడ మొక్కలు ఎన్ని పెరుగుతున్నాయి వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపిడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రూ 12,000 కోసం దారుణ హత్య

## - హత్యకు పాల్పడ్డ ఇద్దరు నిందితుల అరెస్ట్

## - వివరాలు వెల్లడించిన పట్టణ సిఐ కరుణాకర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లికి చెందిన కొలగాని అంజయ్యను జగిత్యాల పట్టణానికి చెందిన బాసోజి శ్రీనివాస్ ఇతని కొడుకు వేణు చారీలు కలిసి డిసెంబర్ 31 న దాడి చేసి చంపినట్టు పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో హత్యకు సంబందించిన వివరాలు వెల్లడించారు. మృతుడు అంజయ్యకు నిందితుడు శ్రీనివాస్ చిట్టి డబ్బులు రూ 12000 ఇచ్చేది ఉండగా అట్టి డబ్బులు ఇవ్వమన్నందుకు నిందితులు ఇద్దరు పథకం ప్రకారం పిలిపించుకుని దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో అంజయ్య మృతి చెందినట్టు మృతుని భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శుక్రవారం నిందితులిద్దరిని లింగంపేట శివారులో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు సిఐ వివరించారు.

# క్యాన్సర్ తో బాధపడుతూ మహిళ ఆత్మహత్య

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామానికి చెందిన ముప్పు రాజమ్మ (53) శుక్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. మృతురాలు బిక్షపతి భార్య, కులం రజకగా గుర్తించారు. వివరాల మేరకు... రాజమ్మ గత కొద్ది సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ, ఇటీవలి కాలంలో మానసికంగా తీవ్రంగా కుంగిపోయినట్లు సమాచారం. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.ఈ ఘటన పై మృతురాలి కుమారుడు ముప్పు కుమారస్వామి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన ఎస్ఐ శేఖర్ రెడ్డి దర్యాప్తు ప్రారంభించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# చికిత్స పొందుతూ పంచాయతీ కార్యదర్శి మృతి.

**సూర్య సారంగాపూర్**



రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్న పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇంతియాజ్ మృతి చెందాడు.గత నెల 14 న లచ్చక్కపేట గ్రామంలో ద్విచవాహనం ఢీకొని తీవ్ర గాయలు కాగా హైదరాబాద్ నగరంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.కాగా మృతినికి భార్య ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.కాగా పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇంతియాజ్ మృతి పట్ల ఎంపీడీవో మహమ్మద్ సలీం తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# అనారోగ్య సమస్యలతో ఉరివేసుకొని వ్యక్తి మృతి..

**సూర్య బోయినపల్లి..**



మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కూస ఓజయ్య 67 సంవత్సరాలు గత మూడు సంవత్సరాలుగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతనప్పటికీ నొప్పి తగ్గకపోవడంతో మానసికంగా తీవ్రంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో తేదీ శుక్రవారం తెల్లవారుజామున సుమారు తన నివాస భవనంలోని ఫిల్లర్ హుక్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. మృతుని కుమారుడు కూస అంజయ్య ( అంజిరెడ్డి) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# డిసెంబర్ మాసంలో తగ్గిన బొగ్గు ఉత్పత్తి

## - రాబోయే మూడు నెలల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తాం - త్వరలోనే అందుబాటులోకి క్యాథ్ ల్యాబ్

## -సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు సంబంధించి రామగుండం ఏరియా-1 పరిధిలోని బొగ్గు బావుల్లో డిసెంబర్ మాసానికి 90 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని, కొన్ని సాంకేతిక కారణాల వల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గిందని ఆ ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిడికె-1, 3 బొగ్గు బావుల్లో 65 శాతం, 2, 2ఏ లో 49 శాతం, 11వ బొగ్గు గనిలో 60 శాతం, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో 101 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు చెప్పారు. జిడికె-11వ బొగ్గు గని లో మూడవ కంటిన్యూ యస్ మైనర్ తీసుకురావడం జరుగుతుందని, 2, 2ఏ గనుల్లో రూఫ్ ఫాల్ ద్వారా బొగ్గు ఉత్పత్తి తగ్గిందని, మిగతా గనుల్లో కొన్ని సాంకేతిక సమస్యల ద్వారా ఉత్పత్తి తగ్గినప్పటికీ రాబోయే మూడు నెలల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తామని జిఎం చెప్పారు. రూ.1.59 కోట్ల సిఎస్ఆర్ నిధులతో రాజీవ్ రహదారి వెంబడి 24 కిలోమీటర్ల మేరకు మొక్కలు నాటడం జరిగిందని, రామగుండం ఏరియా-1 పరిధిలో




ఐదు పబ్లిక్ పార్కులు, 14 గార్డెన్స్ ను ప్రజల సౌకర్యార్థం డెవలప్ చేయడం జరిగిందని వివరించారు. గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రామగుండం రీజియన్ లోనే కార్మికుల కుటుంబాలకు రూ.35 కోట్లతో రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పుకొచ్చారు. సింగరేణి కార్మికులకు ఒక కోటి 15 లక్షల రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడం జరిగిందని, కాంట్రాక్ట్ కార్మికులకు కోసం హెచ్.డి.ఎఫ్.సీ బ్యాంక్ ద్వారా రూ.30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు చెప్పారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సౌకర్యం ద్వారా ఆ కార్మికులకు ఎన్నో సౌకర్యాలు, సదుపాయాలు పొందుతారని జిఎం వివరించారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్స కోసం ఇక్కడి సింగరేణి ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో క్యాథ్ ల్యాబ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగు^న్నాయని, మూడు నెలల్లో క్యాథ్ ల్యాబ్ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. సింగరేణి సంస్థలో పారిశ్రామిక సత్సంబంధాలు మరింత గా మెరుగుపడేందుకు పత్రికా మాధ్యమాల ద్వారా ఎల్లవేళలా సహకారం అందించాలని కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఎస్ఓటు జీఎం కె.చంద్రశేఖర్, ఏజీఎం (ఐఈడి) ఎ.ఆంజనేయులు, ఏసీఎంఓ బి.అంబిక, డీజీఎం (సివిల్) కె.డి.ఎన్. వరప్రసాద్, డీజీఎం(ఫారెస్ట్రీ) బి.కర?, డీజీఎం (ఏరియా వర్క్ షాప్) జితేందర్ సింగ్, డీజీఎం (ఫైనాన్స్) ధనలక్ష్మిభాయి, డీజీఎం (ఎక్స్‌ప్లోరేషన్) టి. రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.వీరారెడ్డి, పర్సనల్ జనరల్ మేనేజర్, ఎం.రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పి.ఓలు శ్రావణ్ కుమార్, హనుమంతరావు, ఎస్ఓఎం(క్వాలిటీ), బి.భ్రహ్మజి, డీజీఎం (సీఎస్పీ) ఎస్.నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకం

**సూర్య మేడిపల్లి**

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రోజు సూర్య దినపత్రిక2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి మాటాడుతూ నిరంతరం సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను వెలుగులోకి తెస్తూ నిష్పక్షపాత వార్తలతో పాఠకుల మెప్పు పొందుతున్న పత్రిక సూర్య పత్రిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ పాత్రికేయ మిత్రులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చందు కుటుంబాన్ని దాతలు ఆదుకోండి...

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కొంతం చందు ఇటీవల జరిగిన కారు ప్రమాదం లో తలకు తీవ్ర గాయం అయింది. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ లోని సిటీ న్యూరో హాస్పిటల్ కి తరలించారు. చికిత్స నిమిత్తం రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. చందు కు తండ్రి కూడా లేడు. ఆ కుటుంబ భారాన్ని తల్లి కూలి పని చేస్తూ పోషిస్తుంది. చందు వైద్య ఖర్చుల నిమిత్తం దాతలు ఎవరైనా తమకు తోచిన సహాయాన్ని అందించాలని చందు తల్లి కోరుతుంది. సహాయం చేసేవారు ఫోన్-పే, గూగుల్-పే సెల్ నెం: 9985225656 చేయాలనీ కోరారు.

## గ్రామాల సమస్యల పరిష్కారం కోసం కదిలిన సర్పంచ్లు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం కట్కాపూర్, ధావనపెల్లి,వస్తాపూర్,కైరిగూడెం గ్రామాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయా గ్రామాల సర్పంచ్లు వివిధ శాఖల అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి, రాయికల్ నుండి ధావన పెల్లి వరకు బస్సు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జగిత్యాల డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు.అలాగే ఎస్సారెస్పి నీరు చివరి ఆయకట్టు గ్రామాల అయిన,కట్కాపూర్,దావన్ పెల్లి,వస్తాపూర్ , ఆల్యానాయక్ తండ వరకు కెనాల్ నిర్మించినప్పటి నుండి ఇప్పటివరకు నీరు అందడం లేదని, సాగునీటికి రైతులు ఇబ్బంది పడుతున్నారని కెనాల్ వెడల్పు పెంచాలని ఎస్సారెస్పి ఎస్.ఈ ని కోరడం జరిగిందని వారు తెలిపారు.కట్కాపూర్ గ్రామం గతంలో మినీ పాక్స్ కేంద్రంగా ఉండేదని, కొత్తగా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో పాక్స్ ఏర్పాటు చేసినప్పటికీ నుండి కట్కాపూర్ గ్రామాన్ని అందులో విలీనం చేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, చుట్టుపక్కల గ్రామాలకు కట్కాపూర్ లో పాక్స్ ఏర్పాటు చేస్తే రైతులకు అన్ని రకాల సేవలు సులభతరం అవుతుం దని సంబంధిత కమిషనర్ వెంటనే స్పందించి సొసైటీ ఏర్పాటు చేయాలనీ, దీంతో దావనపల్లి,వస్తాపూర్,ఆల్యానాయక్ తండ,కైరిగూడెం, గ్రామాలకు అన్ని రకాల అభివ ృద్ధి జరుగుతుందని వారు అన్నారు.తమ గ్రామాల సమ స్యల పరిష్కారం కోరుతూ సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమ ర్పించగా, వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయా గ్రామాల సర్పంచ్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్కాపూర్ సర్పంచ్ పడాల పూరి?మ తిరుపతి, దావన్ పెల్లి, సర్పంచ్ మాలవత్ ప్రసాద్,వస్తాపూర్ సర్పంచ్, తిరుపతి,కైరిగూడెం సర్పంచ్ కుర్ర మల్లవ్వ,ఆయా గ్రామాల ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నంచర్ల సహకార సంఘ సీఈవో కు అరుదైన గౌరవం

**సూర్య పెగడపల్లి**



మండలంలోని నంచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సీఈవో రౌతు మధుకర్ కు అరుదైన గౌరవం దక్కింది. రైతు సేవలకు జాతీయ గుర్తింపు సహకార సంఘ మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సహకార సంఘాల పనితీరును గుర్తించింది నంచర్ల వ్యవసాయ సహకార సంఘ పనితీరును ప్రశంసిస్తూ ఢిల్లీలో జనవరి 26 గణతంత్ర దినోత్సవంలో పాల్గొనాలని సంఘ సీఈవో మధుకర్ భార్యతో రావాలని ఆహ్వానం అందించింది. మాజీ సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్ తో పాలకవర్గ సభ్యులు సిబ్బంది మధుకర్ కు అభినందనలు తెలియజేశారు.

## సమ్మక్కసారలమ్మ నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్

**సూర్య రామడుగు**



రామడుగుమండలం కొరుటపెల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ వెలిసినట్లు ఆనవాళ్లు కన్పించగా మేడారం కోయ పూజరులచే శు క్రవారం సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందరరేగా సర్పంచ్ మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో అమ్మ వార్లు వెలువడం శుభసూచికం అని గ్రామస్తులు అందరూ కూడా తొందరలోనే జరుగబోయే అమ్మవార్ల జాతరను మన గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామస్థులు అంత అమ్మవార్లను దర్శించుకొవలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడారం కోయపూజారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అలోర్స్ టైనీ టాట్స్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సూర్య కరీంనగర్**



వావిలాలపల్లి లోని అలోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అలోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు.ఈ సందరరేగా శ్రీ మహావిష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఆకర్షణీయమైన ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల (బసవన్న) విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి వైభవాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో పోటీతత్వం తోపాటు స్నేహభావం పెరుగుతుంది

### - ఆర్మూర్ కోర్టు పిపి గుడ్ల రామకృష

**సూర్య ఇబ్రహింపట్నం**



క్రిడలతో పోటీతత్వం తోపాటు స్నేహభావం పెరుగుతుంది.ఆర్మూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ అదికారి గుడ్ల రామక ృష? అన్నారు.శు క్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో వేములకుర్తి క్రికెట్ టిం సభ్యులకు క్రికెట్ కిట్టును అందచేశారు. ఈసందరరేగా పిపి రామక ృష? మాట్లాడుతూ యువత క్రిడలతో శారీరక ద ృడత్వం పెంపోందిచుకోని,క్రికెట్, కబడ్డీ, వాలిబాల్ లాంటి అటాలు అడుతు స్నెహభావం పెంపోందిచుకోవాలి. యువత తాము ఎంచు కున్న లక్షం దిశగా పయనించాలి. చెడుఅలవాట్లకు దురంగా ఉండాలని పిపి యువకులకు సుచనలు చేశారు. అనతరం యువకులు పిపి నీ శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రాధరపు ప్రభాకర్, కారం ఇంద్రయ్య,వేములకుర్తి క్రికెట్ టిం సభ్యులు పట్నం నవిన్, అరె సురేందర్,గోడిసెల వెంకటేష్,అన్నారపు రాకేశ్, అరె అరుణ్ ,అందుగుల ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాల ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

**సూర్య - మానకొండూర్ :**



ఇటీవల జరిగిన స్థానిక ఎలక్షన్లో మాల మహానాడు నాయకులు సర్పంచులుగా ఉపసర్పంచ్లుగా ఎన్నికైన వారిని సన్మానం చేశారు. ఇందులో బాగంగా అన్నారం గ్రామ సర్పంచిగా గెలిచిన బొట్ల స్వరూప-కిషన్, రాఘవాపూర్ గ్రామ సర్పంచ్ వెన్న అనిల్ ను మాల మహానాడు నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా మాల మహానాడు రాష్ట్రప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో మన మాల సామాజిక వర్గం ముద్దు బిడ్డలు తమ సత్తా చాటి ప్రజా ప్రతినిదులుగా ఎన్నికై మాల సామాజిక వర్గానికి గర్వకారణంగా నిలిచారని వారిని ఆయన కొనియాడారు.అంతే గాకుండా నేటి రాజకీయాల్లో మన పతాక ఎగురవేసిన నేడు గెలిచి ఇతర ప్రజా ప్రతినిధులను ఆదర్శంగా తీసుకొని మన ఉనికి చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు దామెర సత్యం, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి బోలుమల్ల సదానందం, జిల్లా నాయకులు దండి రవీందర్, మాలమహానాడు మండల ఉపాధ్యక్షుడు రొడ్డ మహేందర్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అసోదా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల్లో, రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలి

## - ఎమ్మార్వో, ఎంపీడీవో కు రామగిరి బిజెపి నాయకుల వినతి పత్రం

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలో, రేషన్ షాపుల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలని మండల ఎమ్మార్వో, ఎంపీడీవోలకు రామగిరి మండల బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు 80 శాతం నిధులు ఇస్తూ, పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వమే అని, కానీ తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీలో రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయకుండా ప్రోటోకాల్ ని తుంగలో తొక్కుతుందని మండిపడ్డారు. ఈ రెండు



శాఖలకు సంబంధం లేని మంత్రుల ఫోటోలు పెడుతూ ప్రధాని ప్రోటోకాల్ ని విస్మరిస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వెంటనే అన్ని గ్రామపంచాయతీల్లో రేషన్ షాపుల్లో ప్రధాని చిత్రపటం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సొమ్ము కేంద్రానిది, సోకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అనే తరహాలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పబోతున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వాటాలా లెక్క చెప్పకుండా మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పంచాయతీల్లో సర్పంచులు లేకపోవడం వల్ల 3000 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని కేంద్ర ప్రభుత్వం జోక్యం వల్లనే రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, కార్యదర్శి కొత్త కమలాకర్, బత్తిని శివ ఓబీసీ అధ్యక్షుడు మైదానం సందీప్, మండల పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తాం

**సూర్య మల్లాపూర్**



మండల ఉపసర్పంచ్ ల ఫోరం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఫోరం మండల అధ్యక్షులుగా మల్లాపూర్ ఉపసర్పంచ్ గడ్డం సోమరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బనావత్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బలసాని ప్రణయ్, కోశాధికారిగా రొడ్డ హారిక రాజుకుమార్, కార్యదర్శులుగా వంగ పోతయ్య, తోట రాజుకుమార్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు సోమరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల అభివ ృద్ధే ధ్యేయంగా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు క ృషి చేస్తామని అన్నారు.

# వాహన ఛోదకులకు సీట్ బెల్ట్ పై అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026లో భాగంగా శు క్రవారంరవాణాశాఖ కరీంనగర్ ఆధ్వర్యంలో వాహన ఛోదకులకు సీట్ బెల్ట్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ముందుగా రేణికుంట టోల్ ప్లాజా సమీపంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో భాగంగా అరవై కార్ల డ్రైవర్లను తనిఖీ చేయగా 45 మంది డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించనందున సీట్ బెల్ట్ ధరించక పోవడం మూలంగా వాహనాల ఛోదకులు తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నందున ప్రతి వాహన డ్రైవర్ సీట్ బెల్ట్ ధరించాలనే అవగాహనను కలిగించడంలో భాగంగా పువ్వుల ను బహూకరించి చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ రాహుల్ కుమార్, యమ్.వి.ఐ.రవి కుమార్, ఏ.యమ్.వి.ఐ లు స్రవంతి ,హరితలు, రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆరినేటర్ డాక్టర్ నీలం సంపత్ ,రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీస్ పై శిక్షణ కార్యక్రమం

**సూర్య మేడిపల్లి /భీమారం**



– మేడిపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం రోజు ఉమ్మడి మేడిపల్లి మండల ఉపాధ్యాయులకు ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీస్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఫిబ్రవరి 26న జాతీయస్థాయిలో జరగబోయే ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీస్ మూడో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, గణితం సామర్థ్యాలను ఏ విధంగా పెంపొందించాలి అనే అంశంపై అనుభవం కలిగిన నిషా?తులతో మేడిపల్లి మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నరసయ్య, భీమారం మండల విద్యాధికారి మధుసూదన్ ల సమక్షంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ హమీద్, భీమారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకటరమణ, కల్వకుంట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ త్రిలోచనారెడ్డి, వివిధ గ్రామాల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

## - జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

**సూర్య మేడిపల్లి**



ప్రక ృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ తెలిపారు. శుక్రవారం మేడిపల్లి మండలంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల ప్రక ృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ పథకం కింద జగిత్యాల జిల్లాలో 20 ప్రక ృతి వ్యవసాయ క్లస్టర్లను గుర్తించి, 1000 హెక్టార్లలో 2500 మంది రైతులతో ప్రక ృతి వ్యవసాయం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో 20 క్లస్టర్ల నుంచి 40 మంది క ృషి సఖీలకు ప్రక ృతి వ్యవసాయం, నేల ఆరోగ్యం, జీవామ ృతం, కషాయాల తయారీ, మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేచురల్ ఫామింగ్ నోడల్ ఆఫీసర్ ఎస్. శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు, వ్యవసాయ అధికారులు, క ృషి సఖీలు పాల్గొన్నారు.

# టి.ఆర్.పి జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షుడిగా గుడ్ల తిరుపతి నియామకం.

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువజన విభాగం జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన గుడ్ల తిరుపతినీ టి.ఆర్.పి యూత్ రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ నియమించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించడానికి అంకిత భావంతో పార్టీకి పని చేస్తూ పార్టీ అభివ ృద్ధికి నిరంతరం తోడ్పాడతనని తెలిపారు. జిల్లాలో ప్రతి మండలంలో యూత్ కమిటీలు పూర్తి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిదే విజయం

**సూర్య, హుజురాబాద్**



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించి చైర్మన్ పదవి సాధిస్తారని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణ%శీ%లోని దర్శిని ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రజలంతా బిజెపి పై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి, నల్ల సుమన్, మెరుగు రాజిరెడ్డి, కేసరి శేషయ్య, పోతుల సంజీవ్, పల్లె వీరయ్య, గూడూరి రామిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వఛరేద సేవా సంఘం

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల రావుపేట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందిగా పనిచేస్తున్న కనకం దుర్గమ్మ భర్త కుమార్ గురువారం అకాల మ ృతిచెందారు. చాలా బీద కుటుంబం కావడంతోదహన సంస్కారం ఆర్థిక అత్యవసరాల కొరకు ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకున్న గోపాల్ రావు పేట గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వఛరేద సేవా సంస్థవారి కుటుంబ సభ్యులకు నగదు 8,700/ రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వఛరేద సేవా సంస్థ అధ్యక్షులు దాసరి కనుకయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి రవిశాస్త్రి, గౌరవ అధ్యక్షులు ఒద్దుల హనుమంత రెడ్డి,అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు దాసరి అనిల్, ఉపాధ్యక్షులు సిపెల్లి తిరుపతి, మాజీ ఎంపిటిసి దాసరి అరుణ్ కుమార్, 5వ వార్డు మెంబర్ ఏపూరి పరుశురాం గౌడ్, మాజీ వార్డు మెంబర్స్ దాసరి బాబు, సిపెల్లి వెంకటేష్ మరియు సేవా సంస్థ సభ్యులు ముంజ శేఖర్ గౌడ్,దాసరి శ్రీనివాస్, సీపెల్లి చంద్రయ్య, జీపీ కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరాలి.

## - బిజెపి మాజీ జిల్లా బాస సత్యనారాయణ..

**సూర్య రామడుగు**

కరీంనగర్ పట్టణం రేకుర్తి 19 డివిజన్లో మున్సిపల్ ఎన్నికల సన్నాహా సమావేశం బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పశ్చిమ జోన్లో ఉన్న 12 డివిజన్లో కాషాయం జెండా ఎగురవేయాలని అన్నారు. పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కరీంనగర్ కార్పొరేషన్ లో స్మార్ట్ సిటీకి సుమారు 450 కోట్ల నిధులను తీసుకువచ్చి కరీంనగర్ కార్పొరేషన్ అభివ ృద్ధి చేశారని అన్నారు. బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు తెప్పించి అభివ ృద్ధిలో ముందు ఉంటారని రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని కేవలం మోడీ కేంద్ర నిధులతోనే అభివ ృద్ధి జరుగుతుందని అన్నారు.ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సంకిటి శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్లు కొండపల్లి సతీష్ పెద్దపల్లి జితేందర్ బండ రమణారెడ్డి వాసు పోన్నల రాము లాలా మురళి విషు? ప్రసాద్ రావు వరాల దేవేందర్ జి రమేష్ ఎల్లంపల్లి రమేష్ ఉప్పరపల్లి శ్రీనివాస్ గోదారి నరేష్ శ్రీనివాస్ దయ్యాల మల్లేశం ఊట్కూరి రాధాక ృష? రెడ్డి ఎడమ సత్యనారాయణ రెడ్డి అప్పల శ్రీనివాస్ మామిడి రమేష్ గంట్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులచే రూపొందించిన వేస్ట్ టు వెల్త్ నమూనాల ఎగ్జిబిషన్ –2025 శుక్రవారం నిర్వహించారు. ఆరు మండలాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రూపొందించిన నమూనాలను ప్రదర్శించారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్(ఎన్ జిఎస్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా స్థానిక సర్పంచ్ మంథని చంటి ప్రారంభించారు. ప్రపంచంలో ఏది కూడా వ్యర్థం కాదని, ప్రతి వస్తువు ఎదో రూపంలో ఉపయోగపడుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ ముగింపు కార్యక్రమానికి ఏఏంఓ పీఎం షైక్ హాజరై సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందేల రేణుక–కుమార్, చైర్మన్ చంద్రకళ, అడవిశ్రీరాంపూర్ హెచ్ఎం ఓదెలు, ముత్తారం ఎంఈఓ హరిప్రసాద్, రామగిరి ఎంఈఓ ఎనగందుల కొమురయ్య, ఎన్ జిసి రాష్ట్ర పీవో విద్యాసాగర్, జిల్లా కోఆర్డినేటర్ అంజన్ కుమార్, స్థానిక హెచ్ఎం శైలజ, మల్కా రాంకిషన్ రావు, శ్రీనివాస్, పద్మజ, గీతారాణి, శ్రీదేవి, సంపత్ కుమార్, దేవేందర్, తదితరులు విజేతలకు బహుమతులను అందించారు.



# ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

**- విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన టెక్నీకల్ అసిస్టెంట్ సస్పెండ్ - సామాజిక తనిఖీ సభలో అధికారుల వెల్లడి**

**సూర్య, రాయికల్**

ఉపాధి హామీ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఉపాధి హామీ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిఆర్డిఓ అడిషనల్ పిడి మదన్మోహన్ అన్నారు. రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో 2024 -25 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పలు పనుల యొక్క వినియోగంపై సామాజిక తనిఖీ బహిరంగ సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని 32 గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులను పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ అడిషనల్ పిడి మదన్మోహన్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను రోల్ కాల్ మస్ట్ చేయాలని, దీని ద్వారా బినామీలను



అరికట్టవచ్చాన్నారు. చట్ట ప్రకారం ఒక కుటుంబానికి ఒకే జాబ్ కార్డు ఉండాలని,100 రోజుల కంటే ఎక్కువ పని చేయించారాదని,.ఒక వేల చేయిస్తే అట్టి డబ్బులను రికవరీ చేయబడుతుందని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా రూ. 7కోట్ల,16 లక్షల 69 వేల 582 వ్యయం తో పనులు నిర్వహించడం జరిగినదని, దీనిలో వివిధ గ్రామాల నుండి 29వేల 870 రూపాయలను రికవరీ కి రాయడం జరిగిందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన టెక్నికల్ అసిస్టెంట్ రామును విధుల నుండి తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ,కూలీలకు పని కల్పించే విధంగా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిఓ దేవేందర్ రెడ్డి,ఎస్ఆర్పి దేవేందర్, ఎంపీడీవో చిరంజీవి,పంచాయతీ రాజ్ ఏఈ ప్రసాద్,ఉపాధి హామీ అంబుడ్స్ మెన్ కృషా?రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి మల్లికార్జున్,ఎంపీఓ సుష్మ,ఏపీవో దివ్య,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,మెట్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గోదారంగనాథుల తిరువీధి ఉత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తిరుప్పావై పాశురాన్ని అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ధనుర్మాస శ్రీ వ్రతంలో భాగంగా 18వ రోజు విశిష్ట తిరుప్పావై పాశురాన్ని పురస్కరించుకొని సిరిసిల్లలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేకువజామున ఉదయం 5 గంటలకు శ్రీ గోదారంగనాథుల తిరువీధి ఉత్సవం ఆలయ ప్రాంగణంలో మంగళ వాయిద్యాలు,వేద మంత్రోచ్ఛారణ,గోవింద నామస్మరణల నడుమ ఆలయ వీధుల గుండా కన్నుల పండువగా సాగింది. అనంతరం ఆలయంలో సామూహిక తిరుప్పావై గోష్ఠి గాన సేవ నిర్వహించగా,భక్తులు గోదా అమ్మవారి పాశురాలను ఏకస్వరంతో ఆలపించి ధనుర్మాస వ్రత సారాన్ని చాటారు. తదుపరి అర్చన,వేద ఆశీర్వచనం,ఇతర కైంకర్యాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ పవిత్ర సేవల అనంతరం ఆలయంలో తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి,భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ మాడమరాజు కృష?మాచార్యులు,సందుగుల వేణు మాధవాచార్యులు,నమిలికొండ జయవర్ధనాచార్యులు,ఆలయ ఈవో మారుతి రావు,ఆలయ సిబ్బంది పీసరి రవీందర్,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏ ఈ కి వినతి పత్రం అందజేసిన జోగాపూర్ సర్పంచ్ షహనాజ్ -సమీర్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామ సర్పంచ్ షాహనాజ్-సమీర్ చందుర్తి ఏ ఈ కి శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ షహనాజ్ -సమీర్ మాట్లాడుతూ,జోగాపూర్ గ్రామంలోని కరెంట్ పీడర్స్ ఎక్కువ ఉండడం వల్ల మరిగడ్డ సబ్ స్టేషన్ నుండి జోగాపూర్ మరియు ఎన్గల్ గ్రామానికి ఒక్కటే స్విచ్ ఉండడం తో వర్షాకాలం లో ఇరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని ఈ సమస్య త్వరగా పరిష్కారించాలని జోగాపూర్ గ్రామ ప్రజలందరీ తరుపున కోరుతున్నమని తెలిపారు. అదేవిధంగా జోగాపూర్ గ్రామంలోని శివాజీ విగ్రహం నుంచి (వైకుంఠ ధామం) స్మశాన వాటిక వరకు స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయగలరని తెలిపారు. జోగాపూర్ గ్రామంలో ఎవరైనా మరణిస్తే, అంతిమ సంస్కారాల విషయం లో జాప్యం జరిగితే చీకటి పడుతుంది. ఆ చిమ్మ చీకట్లో స్మశాన వాటిక దగ్గరికి వెళ్లాలంటే సెల్ ఫోన్ లైట్లను ఆధారంగా తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సమస్య తీరాలి అంటే శివాజీ విగ్రహం నుంచి స్మశాన వాటిక వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చెయ్యగలరాని కోరుకుంటున్నమని అన్నారు. గ్రామంలోని శ్రీ రామాలయం వద్ద మూడు కరెంట్ స్తంభాలను ఆలయం కు వెళ్లే పాత రహదారి వెంబడా వున్నాయి. ఆ స్తంబాలు కూడా వేరొక చోటికి మార్చాలని వినతి పత్రం లో పేర్కొన్నారు.

## మల్కపేటలో శ్రీకృష?యాదవ యూత్ కమిటీ ఎన్నిక

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మల్కపేటలో శ్రీకృష? యాదవ యూత్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎక్కలదేవి జలందర్, ఉపాధ్యక్షులుగా ఎక్కలదేవి రాము, క్యాషియర్గా ఎక్కలదేవి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని నూతన కమిటీ సంకల్పం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో యాదవ యూత్ సభ్యులు ఉరడి ఆనందం, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ డబ్బులకు రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**- ఏవో సూర్యనారాయణ**

**సూర్య, ఇల్లందకుంట**



2019 నుండి ఎవరైతే పీఎం కిసాన్ లబ్ధి పొందుతున్నారో ఆ రైతులు తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రైతు రిజిస్ట్రేషన్ కొరకు మీ ఆధార్ కార్డ్, ఆధార్ కార్డుకు లింక్ ఉన్న మొబైల్ తీసుకొని మీ సమీప మీసేవ సెంటర్లను గాని, మండల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరు. ఈ జనవరి లేదా ఫిబ్రవరి నెలలో పీఎం కిసాన్ డబ్బులు పడాలంటే రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఈ విషయంపై సందేహాలకై మండల వ్యవసాయ అధికారులను సంప్రదించగలరు.

## సర్పంచ్ అంజనీ కుమార్ ను సన్మానించిన కేజీబీవీ ఉద్యోగులు..

**సూర్య రామడుగు**



రాముడు మండలం వెధిర గ్రామ సర్పంచిగా శనిగరపు అంజన్ కుమార్ గెలుపొందారు. కాగా వెధిర గ్రామంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని కవిత తో పాటు సి ఆర్ టి లు ఉద్యోగులు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంజని కుమారుని పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని కవిత సి ఆర్ టి లు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ను కమ్మేసిన పొగ మంచు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణాన్ని శుక్రవారం పొగ మంచు కమ్మేసింది. శుక్రవారం తెల్లవారుజామున నుండి ఉదయం 9 గంటల వరకు సైతం పొగ మంచు అలాగే ఉండడంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. విపరీతమైన చలి పొగ మనసు ఉండడంతో వృద్ధులు పిల్లలు బయటికి రావడానికి భయపడ్డారు. రోడ్లన్నీ పొగ మంచుతో నిండిపోవడం వల్ల రోడ్డుపై ప్రయాణించేవారు కష్టపడాల్సి వచ్చింది. హుజురాబాద్ పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో పొగ మంచు నిండింది.



## "మిర్యాల"ను విమర్శించే స్థాయి "కోట" కు లేదు

**- ఆగ్రహించిన టిబిజికెఎస్ నాయకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



టిబిజికెఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ని విమర్శించే స్థాయి ఐఎన్టీయూసీ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి కి లేదని ఆర్జీ-3 టిబిజికెఎస్ యూనియన్ నాయకులు ఆగ్రహం వెళ్లబుచ్చారు. ఈ మేరకు సెంటినరీ కాలనీ బుద్దె సత్యనారాయణ భవన్ లో తెలంగాణ బొగ్గుని కార్మిక సంఘం ఆర్జీ3%ఉ%ఎపిఎ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకుడు దేవ శ్రీనివాస్ లు శుక్రవారం మాట్లాడారు. టిబిజికెఎస్ యూనియన్ నుంచే ని ప్రస్థానం ప్రారంబమైన విషయాన్ని కోట కు గుర్తు చేశారు. మీ యూనియన్ గెలిచిన చోట కారుణ్య నియామకాలు పోతున్నాయని విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్మికుల మదిలో మెదులుతున్నారని, కార్మికుల పక్షాన ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కారుణ్య నియామకాలు ఇచ్చిన ఘనత, వడ్డీ లేని ఎలీలీణం, ఎన్నో హక్కులు సాధించిన టిబిజికెఎస్ యూనియన్ ను కార్మికవర్గం గుర్తు చేసుకుంటుందన్నారు. క్వార్టర్ లు అమ్ముకోవడం, డిప్యూటేషన్ కు డబ్బులు తీసుకోవడం, ఫ్రీ మస్టర్ లు పడడం ఐఎన్టీయూసీ ఘనత అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాదారం కేశవరావు, వివి గౌడ్, దాసరి మల్లేష్, అల్లం తిరుపతి, సుద్దాల తిరుపతి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, తిప్పారపు తేజ కుమార్, గట్టు శ్రీనివాస్, సైన్ల సత్యనారాయణ, కొప్పుల సురేష్, చింతపట్ల సతీష్, కొమ్ము సందీప్, కొలిపాక రాజయ్య, మైదం సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## మంచు కురిసే వేళలో...అందమైన ప్రకృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



చలికాలం ఉదయం వేళ మంచు కురిసే సమయంలో అందమైన ప్రకృతి పలువురు ఆస్వాదిస్తున్నారు. శుక్రవారం ఉదయం సెంటినరీకాలనీ రాణీ రుద్రమ దేవి స్టేడియంలో, రత్నాపూర్ ప్రాంతంలోని పంట పొలాల్లో, ఇతర ప్రాంతాల్లో మంచు కురిసే ప్రకృతి పలువురి ని ఆకట్టుకుంది.

**- పివీరావుసూర్య, సెంటినరీ కాలనీ**

## కరాటే తో విద్యార్థులకు ఆత్మ రక్షణ.

**సూర్య సారంగాపూర్**



కరాటే నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఆత్మ రక్షణ కు దోహదపడునని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాణి లక్ష్మి కార్యక్రమాన్ని సారంగా పూర్ మండలంలో నీ లక్ష్మీ దేవి పల్లి గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 5 వ తరగతి నుండి 8 వ తరగతి చువుతున్న విద్యార్థులకు కరాటే శిక్షకుడు ఆంజనేయులు మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ అవగాహన సభ

**సూర్య, శంకరపట్నం:**



శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ అంగన్ వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నూనె రమ, డాక్టర్ శ్వేత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నూనె రమ మాట్లాడుతూ ప్రీ స్కూల్ వయసు పిల్లలను తప్పనిసరిగా అంగన్ వాడీ కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం డాక్టర్ శ్వేత మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు అనుబంధ పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఆహారంలో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు రాజమణి, కాంత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# జవారిపేట గ్రామ శివారులో గుర్తు తెలియని మహిళ మృతదేహం.

**- కరీంనగర్ వాసిగా గుర్తింపు. - మానసిక స్థితి బాగోలేక గత 28న ఇంట్లో నుండి వెళ్లి జవారిపేట లో శవమై.**
**- కేసు నమోదు,విచారణ చేపట్టిన పోలీసులు.**

**సూర్య, ఇల్లంతకుంట.**
ఇల్లంతకుంట మండలం జవారిపేట గ్రామ శివారులోని వాగులో గుర్తుతెలియని మహిళ శవం ఉందని ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ కుసమాచారం రాగా వెంటనే వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి మృతదేహం ఫోటోలు సోషల్ మీడియా నందు ప్రచురించగా ఫోటోలు చూసి కరీంనగర్ పట్టణంలోని రా%శీ%నగర్ నివాసి అయిన భోజ రాజ్ కుమార్ అను వ్యక్తి ఫోటోలలో ఉన్న వ్యక్తి తన తల్లి అని గుర్తుపట్టినట్లు, ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా,మృతురాలు భోజ భారతి 60అనే వృద్ధురాలు గత కొంతకాలంగా తన మానసిక స్థితిబాగోలేక కరీంనగర్ నందు చికిత్స చేయిస్తున్నారు. గత 15 రోజుల క్రితం మృతురాలు చిన్న కొడుకు భోజ మల్లికార్జున్ గన్నేరువరం వద్ద ఉంటూ చికిత్స పొందుతూ గత నెల28 న ఉదయం



గంటలకు మృతురాలు ఇంటిలో నుండి ఎటో వెళ్లిపోయింది. అప్పటినుండి కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాలలో వెతుకుతున్న ఆచూకీ తెలియరాలేదు. మృతురాలి కుమారుడు భోజ రాజు కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ తెలిపారు.

# అభివృద్ధే లక్ష్యంగా ఆదర్శ పాలన అందించాలి

**- బానోతు వనజ తహసిల్దార్**

**సూర్య, జూలపల్లి**



అభివృద్ధే లక్ష్యంగా ఆదర్శ పాలన అందించాలని ట్రైని డిప్యూటీ కలెక్టర్,మండల ఇన్చార్జి తహసిల్దార్ బానోతు వనజ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం తహసిల్దార్ వనజను సర్పంచ్ పాతకుల అనూష, పంచాయతీ పాలకవర్గం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి చిన్న వయసులో సర్పంచ్ గా ఎన్నికైన పాతకుల అనూషను అభినందించి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఆదర్శ పాలన అందించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాతకుల అనిల్, వార్డు సభ్యులు గీస స్వప్న,జ్యోత్స్న, మేర శ్రీనివాస్, మేరుగు రమేష్,ఆవుల రాజు, మల్లెత్తుల సర్వయ్య,ఎదుల్ల కనుకయ్య, మహమ్మద్ అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి అప్పగించిన ఎస్సై వెంకటేష్.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు గుర్తించి శుక్రవారం బాధితుడికి కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ అందించారు. మండల కేంద్రానికి చెందిన కందుల సురేష్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. ఈవిషయమై కాల్వశ్రీరాంపూర్ పోలీసులకు పిర్యాదు చేశాడు. కాగా వెంటనే స్పందించిన పోలీసులు ప్రత్యేక పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసి ఫోన్ గుర్తించారు. ఎస్సై వెంకటేశ్ బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా తన ఫోన్ గుర్తించి తనకు అందించిన పోలీసులకు, ఎస్సై వెంకటేష్ కు బాధితుడు కందుల సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసి పోలీస్టేషన్ లో పిర్యాదు చేస్తే ఫోన్ గుర్తించి బాధితులకు అందజేస్తామని ఎస్సై వెంకటేశ్ తెలిపారు.



# పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ గుమస్తా సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక...

**- అధ్యక్షులుగా కొలిపాక సాగర్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ గుమస్తా సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులుగా కొలిపాక సాగర్, ఉపాధ్యక్షులుగా నర్ల గోపాల్ యాదవ్, నలువాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల సతీష్, కోశాధికారిగా రేచవేణి ఓదెలు ఎన్నికయ్యారు. అలాగే సంఘ కార్యవర్గ సభ్యులుగా మొహమ్మద్ అలీ, రావుల గోపీ, పెరుక రాజేందర్, జక్కుల రాజేశం, తౌట్ తిరుపతి, గణబోయిన మల్లికార్జున్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ గుమస్తాల సమస్యల పరిష్కారం, సంఘ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పలువురు గుమస్తా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య బయోపిక్‌లో బ్లేస్సీ

**సూర్య, కోనరావుపేట**



వనజీవి రామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను పర్యావరణ పరిరక్షణ ఫిలిం బ్యానర్‌పై వనజీవి చిత్రంగా రూపొందిస్తున్న చిత్రంలో కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ప్రకృతి ప్రకాష్, తన కూతురు బ్లేస్సీ నటించే అవకాశం లభించడంతో హర్షం వ్యక్తం చేశారు. సినీ దర్శకుడు వేముగంటి దర్శకత్వంలో మ్యూజిక్ డైరెక్టర్ బల్లెపల్లి మోహన్ ఈచిత్రం నిర్మిస్తుండగా సిద్దిపేట జిల్లా కొమురవెల్లి గ్రామంలో షూటింగ్ జరుగుతుండగా రామయ్య వేషధారణలో సీనియర్ నటుడు బ్రహ్మజీతో కలిసి కీలక సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలిపారు. వనజీవి రామయ్య బాటలో నడుస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడుతుండగా అయన బయోగ్రఫీ సినిమాలో నటించడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రకాష్, తన కూతురు బ్లేస్సీని ఏడీ మామిండ్ల దశరథం ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన పాలకవర్గానికి ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం..

**సూర్య, బోయినపల్లి.**



మండలం తడగొండలో శుక్రవారం అన్నపూర్? ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి సన్మానం చేయడం జరిగింది. సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చేపూరి వెంకటేష్, బుర్ర రాజు, చేపూరి లచ్చయ్య లను యూనియన్ అధ్యక్షులు గంగరాజు, ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, విలాసాగర్ వెంకటేష్, చేపూరి మహేష్, గోదాల మనోహర్, ట్రాక్టర్ యూనియస్ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# మొట్లపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా చీరల పంపిణీ చేపట్టగా సర్పంచ్ తులా మనోహర్ రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం సర్పంచ్ తులా మనోహర్ రావు చిన్నారులకు అన్న ప్రసన్న అంగన్వాడి కేంద్రాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుమలత, వార్డు సభ్యులు, మహిళా సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన సర్పంచ్ రాపెల్లి రాజయ్య

**సూర్య, ముత్తారం**




ఆదర్శ పాఠశాలను సందర్శించిన సర్పంచ్ రాపెల్లి రాజయ్య. ముత్తారం మండలంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాలను శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ఉపసర్పంచ్ తో కలిసి సందర్శించారు. విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యత, పరిశుభ్రత, వంటగది నిర్వహణ పరిస్థితులపై సంబంధిత సిబ్బందిని, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనుల కొరకు కేటాయించిన పనులను సందర్శించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం, సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ఉప సర్పంచ్ కలవేన సమ్మక్క చేరాలు ను ఘనంగా సన్మానించారు.

## పార్టీ సిద్ధాంతాలకు అంకితమైన కార్యకర్తలకే అవకాశం

**- బిజెపి పట్టణ అధ్యక్షులు ధూమాల శ్రీకాంత్**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికలలో వార్డుల నుండి పోటీ చేయదలచుకున్న ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. అనంతరం పట్టణ కమిటీ సమావేశంలో పార్టీ బలోపేతం,ఎన్నికల వ్యూహంపై,వార్డు స్థాయి సమన్వయంపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలు భారతీయ జనతా పార్టీకి అత్యంత కీలకమైనవిగా నిలవనున్నాయని, ప్రజలకు నిబద్ధతతో పనిచేసే,సేవాభావం కలిగి, పార్టీ సిద్ధాంతాలకు అంకితమైన కార్యకర్తలకే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే నాయకులకే అవకాశం కల్పిస్తుందని, ఈ ఎన్నికల ద్వారా సిరిసిల్ల మున్సిపల్ పై బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ద్వారా రూ.5వేలు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన మృతురాలు నీళ్ల సర్వక్క కుటుంబానికి శుక్రవారం లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణా?రెడ్డి రూ. 5వేల ను అందజేసి మానవత్వం చాటుకున్నారు. నిరుపేద అయిన సర్వక్క గురువారం రాత్రి కాలినడకన వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం సరసక్కను ఢీకొట్టగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న సాన రామకృష్ణా?రెడ్డి తమ వంతుగా లైన్స్ క్లబ్ తరపున రూ. 5వేలను అందజేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోల్ దాసరి సాయి కుమార్, బొమ్మగాని అనిల్ గౌడ్, చొప్పరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతలకు ఎత్తు బంగారం.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



భక్తుల కొంగుబంగారం సమ్మక్క సారక్క వనదేవతలకు ఎత్తు బంగారం (బెల్లం) మొక్కులను ప్రజలు చెల్లించుకుంటున్నారు. మండల కేంద్రంలో వనదేవతలకు మొక్కులు సమర్పించుకునే క్రమంలో బెల్లం దుకాణంలో ఎత్తు బెల్లాన్ని కాంటావేశారు. కుటుంబ సభ్యులు బంధువులు మేళతాళాలతో అంగడికి వచ్చి కాంటాకు బొట్టుతో అలంకరించి టెంకాయ కొట్టి మహిళ తన ఎత్తు బెల్లాన్ని తీసుకొని వనదేవతల జాతరకు వెళ్లేందుకు ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు.

# ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన

## - 1200 మంది పోలీస్‌లతో భారీ బందోబస్తు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు పర్యటన సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా 1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సురేష్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బందోబస్తు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బందికి పూర్తి వివరాలతో బ్రీఫింగ్ నిర్వహించారు. పర్యటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తును సెక్టార్ల గా విభజించి అదనపు ఎస్పి స్థాయి అధికారులను బాధ్యులుగా నియమించడం జరిగింది అని అన్నారు. ప్రతి అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన విధులను అత్యంత అప్రమత్తతతో నిర్వర్తించాలని సూచించారు. పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్, వాహనాల రాకపోకలు, పార్కింగ్ ప్రదేశాలు, హెలిప్యాడ్ ప్రాంతాలు, కీలక కూడళ్ల వద్ద భద్రతా ఏర్పాట్ల గురించి జిల్లా ఎస్పీ సవివరంగా వివరించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. వీఐపీ వెళ్ళే మార్గాలలో ప్రత్యేక భద్రత ఏర్పాటు చేయడంతో పాటు సీసీటీవీ కెమెరాల ద్వారా నిఘా కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి అధికారి బందోబస్తు కేటాయించిన ప్రాంతంపై పూర్తి అవగాహన చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ప్రజలు, అభిమానులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించాలని, పర్యటనను సజావుగా నిర్వహించేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు భీమ్ రావు, శ్రీనివాస్, డిఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇతర జిల్లా నుంచి వచ్చిన డిఎస్పీలు సి.ఐలు, ఎస్సైలు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయం

### - సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు

**సూర్య కరీంనగర్ టౌన్**



రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా "విద్యుత్ అధికారుల పొలం బాట" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు తెలిపారు. ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 1055 పొలంబాట కార్యక్రమాలు నిర్వహించి గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా 572 వంగిన స్తంభాలను సరిచేయగా, 2650 చోట్ల లూజ్ లైన్లు బిగించారు, అలాగే 1343 ఇంటర్-పోల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు "జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం" అమలు చేస్తున్నామని, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెలను ఎత్తు పెంచామని పేర్కొన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ పనులను స్వయంగా చేయకుండా సమస్యలుంటే వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. రైతుల భద్రత, మెరుగైన సేవల కోసం విద్యుత్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

## కరీంనగర్‌లో టిసిఎన్జీవోస్ జిల్లా సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**సూర్య కరీంనగర్**



కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న కరీంనగర్ జిల్లా టిసిఎన్జీవోస్ సంఘం ఎన్నికలు స్థానిక టీఎన్జీవోల భవనంలో ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికలకు టీఎన్జీవోల సంఘం కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షులుగా సర్దార్ ప్రీత్ పాల్ సింగ్, కార్యదర్శిగా సల్వాజి తిరుమల్ రావు, సహాధ్యక్షులుగా రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన నాయకులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## ప్రారంభమైన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభమైంది. మొదటి రోజు 2, 3, 25, 26, 27 డివిజన్‌లలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అక్బర్ నగర్, ముబారక్ నగర్, శాలపల్లి, కృషా నగర్, న్యూపోరట్ పల్లి, మల్కాపూర్ రోడ్డు, శ్రీనగర్ కాలనీ రాజీవ్ రహదారి తదితర ప్రాంతాల్లో సామూహికంగా ఊడ్చే కార్యక్రమంతో పాటు రోడ్ల ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లను జెసిబి, బ్లేడ్ ట్రాక్టర్లతో తొలగించారు. ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ట్రాక్టర్ లతో తరలించారు. మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించి బ్లీచింగ్ చల్లారు. రామగుండం రైల్వే ఓవర్ బ్రిడ్జ్, అండర్ బ్రిడ్జ్ రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము ను ఊడ్చి శుభ్రం చేశారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి క్షేత్ర స్థాయిలో పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు, నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎకో వారియర్స్ ప్రతినిధి మహేందర్, మెప్మా సిఓలు ఊర్మిళ, శ్వేత, జవాన్లు సోమేష్, ముదాం తిరుపతి, ఉమా మహేశ్వర్, బండారి రవి, అశోక్, సుగుణాకర్, యూసఫ్, సారయ్య, సంపత్, దయానంద్ తదితరులతో పాటు ఆర్పీలు పాల్గొన్నారు.

## పోషకాహారంతో పిల్లలకు సంపూర ఆరోగ్యం

**సూర్య పెగడపల్లి**



ఎదిగే పిల్లలకు పోషకాహారం తోనే సంపూర ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి అన్నారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రం-1లో అక్షరాభ్యాస కార్యక్రమం, గర్భిణీ స్త్రీలకు గుడ్లు, పోషకాహార పదార్థాలను పంపిణీ, మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు బాలామృతం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లలకు అక్షరాభ్యాసం ద్వారా విద్యకు బలమైన పునాది పడుతుందన్నారు. చదువు పట్ల ఆసక్తి పెరిగితే పిల్లల భవిష్యత్ ఉజ్వలంగా మారుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యలో అంగన్వాడి కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి, ఉప సర్పంచ్ పెంటల తిరుపతికి చిన్నారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ దొంతుల శోభ, అంగన్వాడి ఆయా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో పంట పొలాల్లో కొండచిలువ కలకలం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బ్రాహ్మణపల్లి శివారులోని పెద్ద మోరి సమీపాన రైతు పంట పొలంలో 6 ఫీట్ల పొడుగు కలిగిన కొండచిలువ కలకలం సృష్టించింది. రైతు సోదరులు పంట పొలాల్లో బిజీగా ఉన్న సమయంలో ఒడ్లు చెక్కుతుండగా ఒక్కసారిగా కొండ చిలువ పారపై పడగా రైతు చాకచక్యంగా కొండ చిలువ అని భావించి, వెంటనే సమీపంలో రైతులకు తెలియజేసి, రోడ్డుపై వేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొండ చిలువలు చెరువుల్లో చేరి, రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని అన్నారు.

## కన్నాలలో ఏసీపీ పింగిళి జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో కాజిపేట ఎసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ పోలీసు ఉద్యోగి, సామాజిక సేవా కార్యకర్త, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత దేవి లక్ష్మీనర్సయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలు నిరుపేద కుటుంబాలకు ఆపన్నహస్తం అందించారు. పేదలకు బియ్యం పంపిణీ చేశారు. పటిష్టమైన పోలీస్ వ్యవస్థకు ఆయన ఒక అంబాసిడర్ అని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## అక్షరాబ్యాసం...

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవ పట్నం అంగన్వాడీ కేంద్రం 4లో శుక్రవారం రోజున అక్షరాబ్యాసం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లబ్ధి దారులకు ఆరోగ్య సూత్రాలా మీద ఆకు కూరగాయలు వాటి ప్రాధాన్యత బలమైన ఆహారక పోషకాల విలువల గురించి వివరించడం జరిగింది. వైద్యుల సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్, అంగన్వాడీ టీచర్ జలజ, పిల్లలు తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వారణాసిలో లోక కల్యాణార్థం నవాహ్నిక చండీ యాగం

### - తరలివెళ్లిన మండల అర్చకులు

**సూర్య, వీణవంక**



విశ్వనాథుని నిలయమైన కాశీ మహా క్షేత్రంలో లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ఈ నెల 2వ తేది నుండి 10వ తేది వరకు అత్యంత వైభవంగా నవాహ్నిక చండీ యాగం నిర్వహించనున్నారు. తూప్రాన్ పట్టణంలోని శ్రీ లలిత పరమేశ్వరి ఆలయ వ్యవస్థాపకులు, ఆర్ష ధర్మ ప్రభాసక బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో ఈ ధార్మిక కార్యక్రమం జరగనుంది. ఈ మహాయాగంలో ఋత్వికులుగా పాల్గొనేందుకు వీణవంక మండల కేంద్రంలోని స్థానిక పురోహితులు బ్రహ్మశ్రీ సువర శ్రీధర్ శర్మ, దూలం రామకృష్ణ శర్మలు కాశీకి బయలుదేరి వెళ్లారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ యాగంలో శాస్త్రోక్తంగా విశేష పూజలు, హెూమాలు నిర్వహించనున్నారు. స్థానిక అర్చకులు కాశీ వంటి పుణ్యక్షేత్రంలో జరిగే యాగంలో పాల్గొనడం పట్ల పట్టణ భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బి-టెక్ విద్యార్థి మృతితో జేఎన్టీయూలో విషాదం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో బి-టెక్(మెకానికల్) చదువుతున్న విద్యార్థి బండ విగ్నేష్ (22) మృతితో కళాశాలలో విషాదం నెలకొంది. డిసెం బర్-31వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎఫ్.సి.ఐ గౌతమి నగర్‌లో వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విగ్నేష్ తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవా రం మృతి చెందాడు. ఈయన మృతితో కళాశాలలో విషాదం నెలకొంది. విద్యార్థి మృతి పట్ల ప్రిన్సిపాల్ డా. బులుసు విషువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, ఏవో చినాల సుమన్, ఫిజికల్ డైరెక్టర్ పింగళి క్రిష రెడ్డి తదితరులు సంతాపం వెళ్లబుచ్చారు.

## నూతన వార్డు సభ్యులను సన్మానించిన మాజీ సర్పంచ్

**సూర్య, బోయినిపల్లి**



మండలం తడగొండలో నూతనంగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎన్నికైన 2వ వార్డు సభ్యులు చెట్టుకింది చంద్రశేఖర్, 7వ వార్డు సభ్యులు కట్ట జగదీష్‌లను ఇరువురు శబరిమల అయ్యప్ప స్వామి వారి మహా ప్రసాదం తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేష్‌కి అందచేశారు. అనంతరం వారి ఇరువురికి మాజీ సర్పంచ్ సన్మానం చేసి అభినందించరు. గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.



# కార్మికుల దీర్ఘకాలిక వివిధ సమస్యల వెంటనే పరిష్కరించాలి

## -మేనేజర్ కి ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గద్దం తిరుపతి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–1లో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కి గని మేనేజర్ రావుల పాపయ్య ద్వారా వినతి పత్రం అందజేశారు. కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, కార్మికుల మారు పేర్లను సరిచేయాలని, మెడికల్ అటెండెన్స్ రూల్స్ మార్చాలని, జూలై-31వ తేదిన జరిగిన మెడికల్ బోర్డు రద్దుచేసి తిరిగి నిర్వహించాలని, అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్, ఈపీ ఆపరేటర్లకు సరేస్ లో సూటబుల్ జాబు ఇవ్వాలని, సంవత్సరంలో మూడు నెలల జీతంలో ఇన్కమ్ టాక్స్ కట్టడానికి సరిపోతుందని కనీసం అధికారుల మాదిరిగా పెర్క్స్ పై ఇన్కంటాక్స్ మాఫీ చేయాలని, సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణమే నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలల నుండి జరగకపోవడం వలన రక్షణ విషయంలో వెనుకబడినట్లుగా భావిస్తూ, ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదాలు దృష్టిలో పెట్టుకొని ప్రమాదాల నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్



మీటింగ్ ను ఏర్పాటు చేయాలని, ఏరియాలో చాలా క్వార్టర్స్ శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, నూతన బదిలీ విధానం రద్దు చేయాలని, మెరుగైన క్యాడర్ స్కీం విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని, కార్పొరేట్ మెడికల్ బోర్డును యథావిధిగా నిర్వహించాలని, రిటైర్మెంట్ కార్మికుల మెడికల్ ఖర్చుల రసీదులు, వారికి ఎంత బ్యాలెన్స్ ఉన్న విషయాన్ని తెలియజేయాలని, అలాగే వైద్య ఖర్చు రూ.10 లక్షల నుండి రూ.25 లక్షల వరకు పెంచాలని, ఏరియా ఆసుపత్రిలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చాలని, మైన్ ఆక్సిడెంట్ అయినప్పుడు ముందుగా డిస్పెన్సరీ తీసుకు వెళ్లడం తర్వాత ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లడం తర్వాత రిఫరల్ చేయడం చాలా సమయం వృధా అయి విలువైన ప్రాణాలు కోల్పోతున్నందు, ప్రమాదం జరిగిన వెంటనే ఏరియా ఆసుపత్రి నుండి డైరెక్ట్ గా రిఫరల్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని, వివిధ కారణాల వలన ఉద్యోగాలు కోల్పోయిన డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని, విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్ లో ఉన్నందున కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నందున లోక్ అదాలత్ ఏర్పాటుచేసి ఒకేసారి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, మహిళా కార్మికుల అవసరాల దృష్ట్యా అన్ని గనులు విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్, రెస్ట్ రూమ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రిటైర్డ్ కార్మికులకు లాభాల వాటా వెంటనే చెల్లించాలని, క్వార్టర్ ఖాళీ చేయడానికి సంబంధం లేకుండా లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రాజెక్టు ఆవరణలో ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు కొలిపాక సారయ్య, ఎం.ప్రభాకర్ రెడ్డి, తోకల ప్రవీణ్ రెడ్డి, రవికుమార్, నాగరాజు, రాయలింగు, దాసు, గంధం శ్రీనివాస్, రాజన్న, సతీష్, తిరుమలేష్, పులి రాజు, సంపత్, సమ్మయ్య, మల్లేష్, రాజం, తదితరులు పాల్గొన్నారు.

### ఐఎన్టియూసి యూనియన్ లో చేరిన ఏఐటియుసి నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–1 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు మునిశెట్టి నరేష్ కుమార్ (డ్రిల్ ఆపరేటర్), మేకల చంద్రమౌళి (ఈపీ ఆపరేటర్) మరియు మల్లాడి సమ్మిరెడ్డి (ఈపి ఆపరేటర్)లు ఐఎన్టియుసి అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ లో చేరారు. సింగరేణిలో గుర్తింపు సంఘం గా ఎన్నికైన ఎర్రజెండా యూనియన్ కార్మికుల సమస్యలపై పట్టించుకోకపోవడంతో, యూనియన్ పై నమ్మకం కోల్పోయి నిమ్మకు నీరెత్తినట్టు ఉన్న సందర్భంలో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ, మినిమం వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఆకర్షితులై, కార్మికుల కోసం ఐఎన్టీయూసీ లో పరంగా పనిచేస్తామని ముందుకు వచ్చిన నరేష్ కుమార్, చంద్రమౌళి, సమ్మిరెడ్డి లను ఆహ్వానిస్తూ ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్ ఉద్యోగుల సమక్షంలో ఐఎన్టియూసి కండువా కప్పి స్వాగతించారు. రెండు సంవత్సరాలు గడిచిన దీర్ఘకాలిక సమస్యలతో కార్మికులు బాధపడుతున్నారని, ఐఎన్టియుసి ఒక్కటే కార్మికుల పోరాటంలో ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

### దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోతాయి పల్లి గ్రామానికి చెందిన అద్విక 7 సంవత్సరాల అమ్మాయి తీవ్రమైన జ్వరం వలన ఫిట్స్ రావడం తో కొంపల్లి పరమిత హాస్పిటల్ లో వెంటిలేషన్ పైన చికిత్స పొందుతు ప్రాణాలతో కొట్టు మిట్టా డుతుందని గ్రామస్తులు తెలిపారు.వివరాలు గత 16 రోజులనుండి ట్రీట్మెంట్ జరుగుతున్న ఇంక అమ్మాయి కొలుకోవడం లేదన్నారు.ఇప్పటికే 10 లక్షల రూపాయల ఖర్చు అయిందని ఇలాంటి వ్యాధి లక్షలలో ఒక్కరికి ఉంటుంది అని వైద్యులు చెప్తున్నారని తెలిపారు. తమ బిడ్డను కాపాడు కోవడం కోసం ఆర్థిక పరిస్థితి బాగా లేదని తమ బిడ్డకు మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించేందుకు దాతలు ముందికొచ్చి 99487 32493 ఈ నెంబర్ కి ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించి నా బిడ్డను కాపాడాలని తండ్రి సంఘగౌడ్,తల్లి లావణ్య, దాతలను వేడుకున్నారు.

### అడవి లింగాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -I క్యాంపు ప్రారంభం...!

**- ఇన్చార్జి ప్రిన్సిపాల్ శివకుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ క్యాంపును అడవి లింగాల గ్రామం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శివకుమార్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం గురించి గ్రామీణ ప్రాంతంలో గల ప్రజలకు విద్య ఆరోగ్యం ఆర్థిక సాంస్కృతిక సంప్రదాయాల గురించి తెలియజేస్తూ వారిని చైతన్యవంతులను చేయాలని అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలు సక్రమంగా చేయాలని వివరించారు అంతేకాకుండా కళాశాల లో గల సీనియర్ అధ్యాపకులు ఏ ప్రభాకర్ రావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కి ఎన్ఎస్ఎస్ లోగో తో కూడిన టీ షర్ట్స్ ని డొనేట్ చేశారు ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామము ప్లాస్టిక్ రహితంగా చేసి, మొక్కలను నాటి, పర్యావరణ రక్షణ కార్యక్రమాలు చేయాలని వివరించారు. చివరగా ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ పిఒ ఎస్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపు వారం రోజుల పాటు ఉంటుందని వారం రోజులు అడవి లింగాల గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలు అదేవిధంగా ర్యాలీలు, సర్వేల వంటి సేవా కార్యక్రమాలు ఉంటాయని వివరించారు మొదటిరోజు హనుమాన్ గుడి ఆవరణలో చుట్టుపక్కల క్లీన్ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గంగారెడ్డి, శశిధర్, వసంతలక్ష్మి, వరుణ్ రాజ్, రాజు , ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని లింగంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వనిత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి తరగతులకు సంబంధించిన విద్యార్థులు జనరల్ గురుకుల పాఠశాలలో ఐదు నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈనెల 21 తేదీలోగా అవసరమైన ధ్రువపత్రాలతో మీసేవ కేంద్రంలో రూపాయలు 100 రుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ఫిబ్రవరి 22వ తేదీ నా ఎంపిక చేసుకున్న పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షల్లో వచ్చిన మార్కులు ఆధారంగా గురుకుల పాఠశాలలో ప్రవేశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ అవకాశాన్ని సంబంధిత లింగంపేట మండల ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

### మహిళా సమైక్య భవనం కోసం స్థలం పరిశీలించిన సర్పంచ్


**సూర్య రెంజల్**



ప్రభుత్వం మంజూరు చేస్తున్న మహిళా సమైక్య భవనం కోసం స్థలాన్ని పరిశీలించినట్లు సర్పంచ్ ఆవుల సవిత నరేష్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని బాగేపల్లి గ్రామంలో గల మహిళా సంఘాల సమావేశాల కొరకు భవనం మంజూరు చేసేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు సర్పంచ్ సవిత నరేష్ తెలిపారు. ప్రభుత్వం మహిళలకు సమావేశాలను గ్రామాల భారీగా నిర్వహించుకునేందుకు భవనాలను మంజూరు చేయటం జరుగుతుందని దానిలో గ్రామంలో ఉన్నటువంటి స్థలాన్ని ప్రభుత్వానికి సూచించినట్లయితే భవనం కోసం నిధులు మంజూరు కావడం జరుగుతుందని ఐకెపి ద్వారా ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ స్థల పరిశీలనలో ఉప సర్పంచ్ జ్యోతి, మాజీ సర్పంచ్ పాముల సాయిలు, వార్డు సభ్యులు గంగమణి, భూలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామ పెద్దలు సాయిలు,లక్ష్మణ్ అబ్బన్న, అభిషేక్, సతీష్, సాయికుమార్, సాకేత్ తదితరులు ఉన్నారు.

### గెలుపే లక్ష్యంగా ఒక్కట్కై పనిచేయాలి

**సూర్య బోధన్**




త్వరలో మున్సిపల్ ఎన్నికలు రానున్న సందర్భంగా బోధన్ పట్టణంలోని ఎంపిఆర్ కార్యాలయం లో నిర్వహించిన బోధన్ పట్టణ శాఖ సన్నాహక సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మోదీజీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి ఇంటి ముందు చేరి వివరించాలని. ఆయుష్ మాన్ భారత్, పి.ఎం.ఆవాస్ యోజన, ఉజ్వల గ్యాస్, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, జన్ ధన్ యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అభివృద్ధి ఆలస్యం వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా అందరూ ఒక్కట్కై పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కంద గట్ల రాంచందర్, జిల్లా కార్యదర్శి రాధాక్క జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కోనరావుపేట పిహెచ్ సి సెంటర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత కోనరావుపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్, చెకప్ ఆన్లైన్ నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల ప్రోత్సాహంపై సమీక్షించి, ఎన్సీడీ, టీబీ వంటి కేంద్ర ఆరోగ్య పథకాల లక్ష్యాలను సాధించాలని వైద్యాధికారులు డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ సురేష్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బాలచంద్రం పాల్గొన్నారు.

### జాతీయస్థాయి హ్యాండ్ బ్యాగ్ పోటీలకు మోడల్ విద్యార్థి ఎంపిక

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి రామడుగు సిద్దు అండర్ 14 హ్యాండ్ ఎస్జి ఎఫ్ జాతీయస్థాయిలో ఎంపికయ్యాడు. డిసెంబర్ 28 29న మహబూబ్నగర్లో జరిగిన రాష్ట్రస్థాయిలో జట్టులో ఎంపికై ఈనెల ఐదు నుండి తొమ్మిది వరకు రాజస్థాన్లో జరగనున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకుఎంపికయ్యాడు. ఎంపికైన విద్యార్థి సిద్దును పాఠశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్ సర్పంచ్ మోయిజు మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి ఉప సర్పంచ్ రాజు విద్యా కమిటీ చైర్మన్ జలజ వైస్ ప్రిన్సిపల్ రమేష్ ఉపాధ్యాయుల బృందం అభినందించారు.